


మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 162 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | గురువారం 5 జూన్ 2025 | వెల : 2-00



# నేరస్థులకు నేరగాడి అండ

- రాష్ట్రంలో ప్రమాదకర రాజకీయాలు: చంద్రబాబు
- ఒకప్పుడు క్రిమినల్స్‌ను కలవడానికి నాయకులు భయపడేవారు
- ఇప్పుడు నిస్సిగ్గుగా కలవడమే కాదు.. వారి దన్నుతో రాజకీయం చేస్తున్నారు
- వైసీపీ వారు వేధించారని మనమూ వారిని వేధించడం సరికాదు
- తప్పు చేశారని రుజువైతే ఎంతటి వారికైనా శిక్ష తప్పదు
- అదే మన విధానం..
- కక్ష సాధింపులు మన పద్ధతి కాదు
- క్యాబినెట్ భేటీలో సీఎం స్పష్టీకరణ

స్వర్ణసాగరం అమరావతి

రాష్ట్రంలో ప్రమాదకర రాజకీయాలు నడుస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆందోళన వ్యక్తంచేశారు. మాజీ సీఎం జగన్ నేరపూరిత రాజకీయాలు చేస్తున్నారని, ఇలాంటి వారితో చాలా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. 'విజయ్ మాల్యా లాంటి ఆర్థిక నేరగాళ్లు శిక్ష నుంచి తప్పించుకోవడానికి దేశం విడిచిపోయారు. కానీ జగన్ లాంటి ఆర్థిక నేరగాడు రాష్ట్రంలోనే ఉంటూ ఇతర నేరస్థుల్ని ఏకంచేసే పనిలో నిమగ్నమయ్యారు. ఇక్కడే ఉంటూ వారిని ప్రేరేపిస్తున్నారు. రాజకీయ ముసుగులో ఒక నేరస్థుడు ఇతర నేరస్థులకు అండగా నిలుస్తానంటున్నాడు. ఇది ఏ తరహా రాజకీయమో ప్రజలే అర్థం చేసుకోవాలి' అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర మంత్రివర్గ సమావేశం వెలగపూడి సచివాలయంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా జగన్ తీరుపై సీఎం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు నేరస్థుల్ని రాజకీయ నాయకులు కలవాలంటే భయపడేవారని.. ఇప్పుడు నిస్సిగ్గుగా.. బహిరంగంగా.. నేరగాళ్లను కలవడమే కాకుండా వారిని అడ్డం పెట్టుకునే రాజకీయాలు చేస్తున్నారని.. నేరస్థులకు అండగా ఉన్నామని సందేశమిస్తూ రాజకీయాలను అధోగతికి తీసుకుపోతున్నారని ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో తప్పులు చేసిన వారు ఇంకా బయటే తిరుగుతున్నారంటూ పలువురు మంత్రులు ప్రస్తావించారు. జగన్‌లో అరెస్టు భయం పెరుగుతోందని కొందరు మంత్రులు వ్యాఖ్యానించారు. గతంలో ఏ తప్పూ చేయకుండానే చంద్రబాబును, పలువురు టీడీపీ నాయకులను జైళ్లకు పంపారని.. ఘోరమైన తప్పులు చేసి కూడా జగన్‌లాంటి వారు ఇంకా బయటే తిరుగుతున్నారని మంత్రి సంధ్యారాణి అన్నారు. దీనిపై సీఎం స్పందించారు. 'తప్పు చేసినవారు శిక్ష నుంచి తప్పించుకోలేరు. అదే సమయంలో వైసీపీ ప్రభుత్వంలో మనల్ని వేధించారని.. మనమూ అదే పంథాలో వైసీపీ నేతలను వేధించడం సరికాదు' అన్నారు.

**క్వాటమ్ వ్యాలీపై అవగాహన..**

క్యాంటమ్ వ్యాలీపై ప్రజల్లో అవగాహన పెంచాలన్న సీఎం.. దానివల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో వివరించాలని సూచించారు. ప్రస్తుత కంప్యూటర్లు 8 గంటల్లో చేసే పనిని క్వాంటమ్ వ్యాలీ కంప్యూటర్ల ద్వారా 12 నిమిషాల్లోనే పూర్తిచేయవచ్చని.. ఇలాంటి అంశాలను సామాన్య ప్రజలకు తెలియజెబితే.. వారికి ఈ ప్రాజెక్టు గొప్పదనం అర్థమవుతాయన్నారు. క్వాంటమ్ వ్యాలీ భవన నిర్మాణ డిజైన్లను తయారు చేస్తున్నారంటూ.. వాటిలో కొన్నింటిని మంత్రివర్గ సహచరులకు చూపించారు. మిగిలిన డిజైన్లు కూడా సిద్ధమయ్యాక డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు చూపించాలని అధికారులను ఆదేశించారు. అలాగే పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్రం నుంచి సానుకూలత వ్యక్తమైందని సీఎం మంత్రులకు చెప్పారు. ఈ ప్రాజెక్టుకు నిధుల సమీకరణ జరుగుతోందని అన్నారు. తక్షణం దీనిని చేపట్టాల్సి ఉందని.. కేంద్రం సహకారంతో పాటు ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ), ఇతర బ్యాంకుల నుంచీ రుణాలు తీసుకుని సునాయాసంగా పూర్తి చేయవచ్చని అభిప్రాయపడ్డారు.

**మంత్రి స్వయంగా ఆహ్వానిస్తారు..**

ఈ నెల 21న యోగా దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని చంద్రబాబు మంత్రులకు సూ చించారు. ప్రజల్లో అవగాహన పెంచే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అందులో భాగంగా 15న తిరుపతిలో సినిమా తారలతో యోగాంధ్ర నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ స్వయంగా వెళ్లి సినిమా నటులను ఆహ్వానిస్తారని తెలిపారు. - మిగతా3లో



# విజయోత్సవాల్లో ఘోర విషాదం!

- చిన్నస్వామి స్టేడియంలో తొక్కిసలాట..
- 11మంది మృత్యువాత.. 33 మందికి గాయాలు'
- ఐపీఎల్ విజేతలను చూసేందుకు బెంగళూరులో పోటెత్తిన అభిమానులు
- గేట్లు తీయడంతో భారీగా తొక్కిసలాట.. మృతుల్లో నలుగురు మహిళలు
- న్యాయ విచారణకు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆదేశం
- బెంగళూరులో వేడుకల మధ్య ఒక యువకుడికి కత్తిపోట్లు
- హైదరాబాద్‌లో అభిమానుల హల్‌చల్.. పలుచోట్ల ట్రాఫిక్ జామ్

స్వర్ణసాగరం బెంగళూరు

బెంగళూరులో బుధవారం తలపెట్టిన ఆర్‌సీబీ విజయోత్సవ వేడుకల్లో ఘోర విషాదం సంభవించింది. పరిమితికి మించి వేలాదిగా క్రికెట్ యువ అభిమానులు పోటెత్తడంతో చిన్నస్వామి స్టేడియం గేట్ల వద్ద భారీగా తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో 11 మంది మృత్యువాతపడ్డారు. 33మంది గాయపడ్డారు. బెంగళూరు జట్టు (రాయల్ చాలెంజర్స్ బెంగళూరు) 18 ఏళ్ల తర్వాత తొలిసారి ఐపీఎల్ కప్‌ను గెలుచుకుంది. ఈ సందర్భంగా బెంగళూరులో పలు కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆర్‌సీబీ క్రికెటర్లు సాయంత్రం 6గంటలకు స్టేడియానికి చేరుకుంటారని నిర్వాహకులు ప్రకటించారు. స్టేడియం సామర్థ్యం 30-40 వేలు. కానీ, స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ, కెప్టెన్ రజత్ పటీదార్ సహా తమ అభిమాన ఆటగాళ్లను ప్రత్యక్షంగా చూసేందుకు మధ్యాహ్నం ఒంటి గంటకే లక్షమంది తరలివచ్చారని సమాచారం. మరో మూడు గంటల్లో ఇంకో లక్షమంది అక్కడకు చేరుకున్నారు. వారిని నిర్వాహకులు, పోలీసులు అదుపు చేయలేకపోయారు. దీంతో తొక్కసలాట చోటుచేసుకుంది. కార్యక్రమ వివరాలను ముందుగా అందించకపోవడం, అభిమానులకు నిర్దిష్ట మార్గదర్శకాలు జారీ కాకపోవడంతో ఈ దారుణం చోటుచేసుకుందని సమాచారం. మృతులలో నలుగురు మహిళలు, ఆరుగురు పురుషులు, ఒక చిన్నారి ఉన్నారు. - మిగతా2లో



## కుల గణనపై కేంద్రం కీలక నిర్ణయం

- తదుపరి దేశ జనాభా గణన 2027, మార్చి ఒకటి నుంచి ప్రారంభం
- 2026 అక్టోబర్ నుంచే లడఖ్, జమ్ముకశ్మీర్ హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ తదితర ప్రాంతాలలో ప్రారంభం
- జనగణనను రెండు దశల్లో నిర్వహించనున్న ప్రభుత్వం
- దేశవ్యాప్తంగా ఉన్న పురుషులు, మహిళల గణాంకాలతో పాటు, వారి కులం, ఉపకులాలపై ప్రభుత్వం సమాచారం సేకరణ



## 'వెన్నుపోటు దినం' సక్సెస్‌పై వైఎస్ జగన్ ట్వీట్

- పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు
- "సంవత్సరం క్రితం చంద్రబాబు అధికారంలోకి వచ్చారు..
- కానీ ఇప్పటి వరకు ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని కానీ, హామీని కానీ అమలు చేయలేదు
- తనను నమ్మిన రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు ద్రోహం చేశారు"

స్వర్ణసాగరం తాడేపల్లి:

'వెన్నుపోటు దినం' సక్సెస్‌పై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ట్వీట్ చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. "సంవత్సరం క్రితం చంద్రబాబు అధికారంలోకి వచ్చారు.. కానీ ఇప్పటి వరకు ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని కానీ, హామీని కానీ అమలు చేయలేదు. తనను నమ్మిన రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు ద్రోహం చేశారు" అంటూ వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా నిలదీశారు. "ఎన్నో హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా - మిగతా3లో

# పరిశ్రమలు పెట్టేదాకా నిరంతర పర్యవేక్షణ

- రూ.9.5 లక్షల కోట్ల పెట్టుబడులు ..
- 8.5 లక్షల ఉద్యోగ కల్పనకు ఒప్పందాలు
- ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు మా లక్ష్యం
- వైసీపీ ఐదేళ్లలో సాధించలేనివి 11 నెలల్లోనే తెచ్చాం
- పెట్టుబడుల ఆకర్షణతోపాటు ప్రాజెక్టుల పూర్తికీ చర్యలు
- ఉపాధి కల్పనపై భేటీలో అధికారులకు లోకేశ్ ఆదేశం



స్వర్ణసాగరం అమరావతి


వైసీపీ ఐదేళ్ల పాలనలో సాధించలేని పెట్టుబడులను 11 నెలల్లోనే రాష్ట్రానికి తీసుకు వచ్చామని ఐటీ, మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. వెలగపూడి సచివాలయంలో బుధవారం ఆయన ఉపాధి కల్పనపై మంత్రులు, అధికారులతో సమావేశమయ్యారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలను కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ఇప్పటి వరకూ 9.20 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు కంపెనీలు ముందుకొచ్చాయని, వాటి ద్వారా 8.5 లక్షల మంది యువతకు ఉద్యోగాలను కల్పించేలా అవగాహనా ఒప్పందాలను చేసుకున్నామన్నారు. రాష్ట్రంలో భారీపెట్టుబడులు, అత్యధిక ఉద్యోగాలను కల్పించేందుకు ఎన్‌టీపీసీ, బీపీసీఎల్, రిలయన్స్, టాటాపవర్ వంటి సంస్థలు ముందుకొచ్చాయని తెలిపారు. అవి రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించేవరకూ ఆ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని లోకేశ్ సూచించారు. పునరుద్పాదక ఇంధన ప్రాజెక్టులకు భూమితోపాటు ఇతర మౌలిక సదుపాయాలను యుద్ధప్రాతిపదికన కల్పించాలని కోరారు. అతి పెద్ద తీరప్రాంతం కలిగిన మన రాష్ట్రం పర్యాటకరంగానికి అనువైందని, ఆ రంగంలో విస్తృతమైన ఉపాధి అవకాశాలున్నాయన్నారు. విశాఖలో వరుణ్ బీచ్ శాండ్, ఓబెరాయ్ వంటి స్టార్ హోటళ్ల నిర్మాణాలకు అవసరమైన అనుమతులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో బీచ్‌శాండ్, కోల్ గ్యాసిఫికేషన్ మైనింగ్ రంగాల్లో పెట్టుబడులు, ఉపాధి అవకాశాలను అన్వేషించాలన్నారు. రాష్ట్రానికి కొత్తగా వచ్చే పరిశ్రమలకు అవసరమైన మానవ వనరులను సమకూర్చడంలో భాగంగా యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించాలని సూచించారు. స్కిల్ ఎకోసిస్టమ్ కల్పించాలని, బీసీసీఐ సహకారంతో అమరావతిలో వరల్డ్ క్లాస్ స్టేడియం నిర్మాణానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని కోరారు. పెట్టుబడులు పెట్టేందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు త్వరితగతిన అనుమతులు ఇచ్చేందుకు వీలుగా వాట్సప్ గవర్నెన్స్‌తో అనుసంధానం చేయాలన్నారు. అధిక ఉపాధికి అవకాశం ఉన్న చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రైమ్ మినిస్టర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్‌తో అనుసంధానం చేయాలని కోరారు. దానివల్ల ఆ పరిశ్రమలకు - మిగతా3లో



## నాలుగేళ్ల కొడుకును చంపి.. ఆపై తల్లి ఆత్మహత్య

స్వర్ణసాగరం కాకినాడ

కుటుంబ కలహాల నేపథ్యంలో తీవ్ర మనస్తాపానికి గురైన ఓ మహిళ నాలుగేళ్ల కుమారుడిని చంపి, తానూ ఆత్మహత్య చేసుకుంది. కొడుకుకి ఊపిరాడకుండా ముక్కుకి, నోటికి ప్లాస్టర్లు వేసి, తాను ఫ్యానుకు ఉరి వేసుకుంది. కాకినాడలో బుధవారం జరిగిన ఈ విషాద ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కాకినాడ రేచర్లపేటలోని దౌర్ల వారి వీధికి చెందిన రాజాల రమ్యదీప్తి (30), శరత్‌బాబు దంపతులు. వీరికి సియాన్ ప్రశాంత్ (4) అనే కుమారుడు ఉన్నాడు.



## వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ ఎవరో రాష్ట్రమంతా తెలుసు

- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నేటికి ఏడాది
- వెన్నుపోటు దినం నిర్వహించిన వైసీపీ
- వెన్నుపోటు పదానికి జగనే పేటెంట్ రైట్స్ తీసుకున్నారని షర్మిల ఎద్దేవా
- ప్రతిపక్ష నేతగా జగన్ విఫలమయ్యారని, ఆయన కూడా వెన్నుపోటుదారుడే

స్వర్ణసాగరం అమరావతి

వెన్నుపోటు అనే పదానికి జగన్ బ్రాండ్ అంబాసిడర్.... ఆ పదానికి పేటెంట్ హక్కులు కూడా ఆయనకే దక్కుతాయి" అంటూ ఏపీ కాంగ్రెస్ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన నేపథ్యంలో, ఇవాళ వైసీపీ వెన్నుపోటు దినం కార్యక్రమం నిర్వహించడంపై షర్మిల విమర్శనాస్త్రాలు సంధించారు. వైసీపీ నిర్వహించే 'వెన్నుపోటు దినం' కార్యక్రమానికి ఎలాంటి అర్థం లేదని, రక్త సంబంధాన్ని అడ్డుపెట్టుకొని అవసరాలకు, పాదయాత్రలకు వాడుకొని - మిగతా3లో

# అమెరికా వర్సెస్ చైనా

## మిక్కీ, మౌస్ లలో నేతల వ్యవహారం

**న్యూఢిల్లీ :** చైనా ఆర్థిక, సాంకేతిక వ్యూహాలు అమెరికా ఆధిపత్యాన్ని సవాలు చేయడానికి ఉద్దేశించినవి. దక్షిణ చైనా సముద్రం, బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ వంటి చర్యలు ఈ లక్ష్యంలో భాగం. అయితే, అమెరికా ఆంక్షలు, ఇండో?పసిఫిక్ ఒప్పందాలు చైనాకు సవాళ్లుగా నిలిచాయి. చైనా ఆఫ్రికాలో వాణిజ్య ఆధిపత్యం సాధించినప్పటికీ, పూర్తి విజయం సాధించలేకపోయింది, త్రిశంకు స్వర్గంలా మధ్యలో నిలిచిపోయింది. బ్రిక్స్ దేశాలు డాలర్ ఆధిపత్యాన్ని తగ్గించేందుకు కొత్త కరెన్సీ లేదా చెల్లింపు విధానం కోసం చర్చించాయి. 2024లో రష్యా 'ది యూనిట్' అనే బంగారం ఆధారిత కరెన్సీని ప్రదర్శించినప్పటికీ, ఇది అమలులోకి రాలేదు. చైనా?ఇండియా విభేదాలు, ఏకీకృత బ్యాంకు లేకపోవడం వంటి సమస్యలు ఈ ప్రయత్నాన్ని అసాధ్యం చేశాయి. డాలర్ ఇప్పటికీ 58% గ్లోబల్ రిజర్వ్‌లలో ఆధిపత్యం చెలాయిస్తోంది. చైనా దక్షిణ చైనా సముద్రంలో 2016లో ఖఅం తీర్పును తిరస్కరించడం ద్వారా అం తర్జాతీయ చట్టాన్ని ఉల్లంఘించిందని విమర్శలు ఎదుర్కొంది. ఈ తీర్పు చైనా చర్యలను నియంత్రించలేకపోయింది, ఇది చైనా యొక్క 'సినోసెంట్రిక్' లక్ష్యాలను కొనసాగించేలా చేసింది. ఈ వైఫల్యం చైనా అంతర్జాతీయ చట్టపరమైన సవాళ్లను సూచిస్తుంది. చైనా యొక్క భౌగోళిక రాజకీయ లక్ష్యాలు అమెరికాతో పోటీ, బ్రిక్స్ కరెన్సీ, చట్టపరమైన సవాళ్లు పాక్షిక విజయాలు, పాక్షిక వైఫల్యాలతో త్రిశంకు స్వర్గంలా నిలిచిపోయాయి.

### ఇండో పసిఫిక్‌లో చైనా దూకుడు..

తైవాన్‌ను చైనా తన భూభాగంలో భాగంగా పరిగణిస్తుంది. అయితే తైవాన్ తనను స్వతంత్ర దేశంగా చూస్తోంది. ఈ అంశం దశాబ్దాలుగా చైనా?తైవాన్ మధ్య, అలాగే చైనా?అమెరికా మధ్య ఉద్రిక్తతలకు కారణమైంది. పీట్ హెగ్సెత్ తన ప్రసంగంలో చైనా తైవాన్ చుట్టూ సముద్ర జలాల్లో యుద్ధ విమాన వాహక నౌకలను మోహరిస్తూ బెదిరింపులకు పాల్పడుతోందని ఆరోపించారు. ఇటీవలి సంవత్సరాల్లో, చైనా తైవాన్ సమీపంలో సైనిక విన్యాసాలు, యుద్ధ విమానాల రాకపోకలను పెంచింది. ఇది ఈ ప్రాంతంలో భద్రతా ఆందోళనలను పెంచింది. ఉదాహరణకు, 2024లో చైనా తైవాన్ సమీపంలో రికార్డు స్థాయిలో సైనిక విన్యాసాలు నిర్వహించినట్లు నివేదికలు సూచిస్తున్నాయి. చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి లిన్ జియాన్, తైవాన్ అంశం చైనా అంతర్గత వ్యవహారమని, ఇందులో విదేశీ దేశాల జోక్యం అనవసరమని స్పష్టం చేశారు. ఈ స్పందన చైనా "ఒకే చైనా" విధానాన్ని గట్టిగా నొక్కి చెబుతుంది, ఇది తైవాన్‌ను తమ భూభాగంగా చూసే వైఖరిని



ప్రతిబింబిస్తుంది. ఇండో?పసిఫిక్ ప్రాంతంలో చైనా దూకుడు కేవలం తైవాన్‌కే పరిమితం కాదు. దక్షిణ చైనా సముద్రంలో చైనా ఏకపక్ష చర్యలు, ద్వీపాల నిర్మాణం, సైనికీకరణ వంటివి ఫిలిప్పీన్స్, వియత్నాం, మలేషియా వంటి దేశాలతో వివాదాలకు దారితీశాయి. హెగ్సెత్ తన ప్రసంగంలో ఈ భౌగోళిక వివాదాలను ప్రస్తావిస్తూ, చైనా ఈ ప్రాంతంలో ఆధిపత్యం కోసం ప్రయత్నిస్తోందని విమర్శించారు. చైనా యొక్క "బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్" (ఃభీఎ) ద్వారా ఆర్థిక, వాణిజ్య ఒత్తిళ్లను కూడా ఈ ప్రాంతంలోని దేశాలపై చైనా చేస్తోందని అంతర్జాతీయ విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదనంగా, హెగ్సెత్ పనామా కాలువపై చైనా ఆధిపత్య ప్రయత్నాలను ప్రస్తావించారు. చైనా లాటిన్ అమెరికాలో తన ప్రభావాన్ని పెంచుకోవడానికి పనామా కాలువను ఒక వ్యూహాత్మక సాధనంగా ఉపయోగించుకోవాలని చూస్తోందని ఆయన ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు చైనా యొక్క ఆర్థిక, సైనిక విస్తరణ వైఖరిని ఎదుర్కోవడానికి అమెరికా తీసుకుంటున్న చర్యలను సూచిస్తాయి. చైనా దూకుడును అడ్డుకోవడానికి అమెరికా ఇండో?పసిఫిక్ ప్రాంతంలో తన సైనిక, ఆర్థిక సామర్థ్యాలను బలోపేతం చేస్తోంది. హెగ్సెత్ తన ప్రసంగంలో ఈ ప్రాంతంలోని మిత్ర దేశాలైన జపాన్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, భారతదేశం వంటి దేశాలతో సహకారాన్ని పెంచడం, రక్షణ వ్యయాన్ని పెంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంలో, ఆసియా?పసిఫిక్ ప్రాంతంలో అమెరికా నాయకత్వంలో ఏర్పడిన సహకారం మరింత బలపడుతోంది. ఈ కూటమి చైనా యొక్క ఆధిపత్య ధోరణులను అడ్డుకోవడానికి కీలక పాత్ర పోషిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. అమెరికా తైవాన్‌కు ఆయుధాల సరఫరా, సైనిక శిక్షణను కొనసాగిస్తోంది, ఇది చైనాకు కోపం తెప్పిస్తోంది. చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి లిన్ జియాన్, అమెరికా తైవాన్‌కు ఆయుధాల సరఫరా, సైనిక సంబంధాలను నిలిపివేయాలని హెచ్చరించారు. "నిప్పుతో ఆడుకోవద్దు" అనే వ్యాఖ్య చైనా యొక్క గట్టి వైఖరిని, ఈ అంశంలో ఎట్టి రాజీ లేని స్థితిని సూచిస్తుంది. ఈ ఉద్రిక్తతలు భవిష్యత్తులో సైనిక ఘర్షణలకు దారితీసే అవకాశం ఉందని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇండో?పసిఫిక్ ప్రాంతంలో అమెరికా?చైనా మధ్య ఈ ఉద్రిక్తతలు కేవలం రాజకీయ, సైనిక సమస్యలకే పరిమితం కాక, ఆర్థిక, వాణిజ్య రంగాలపై కూడా ప్రభావం చూపవచ్చు. చైనా ఆర్థిక ఒత్తిళ్లు, వాణిజ్య ఆంక్షలు ఈ ప్రాంతంలోని దేశాల ఆర్థిక స్థిరత్వాన్ని ప్రభావితం చేయవచ్చు. అదే సమయంలో, అమెరికా యొక్క సైనిక బలోపేతం, మిత్ర దేశాలతో సహకారం ఈ ప్రాంతంలో శాంతి, స్థిరత్వాన్ని కాపాడేందుకు కీలకం.

# 4,302కు చేరిన కొవిడ్ కేసులు..

# 24 గంటల్లో ఏడుగురు మృతి

**న్యూఢిల్లీ:** దేశంలో మరోసారి కొవిడ్ కేసుల సంఖ్య పెరుగుతోంది. కొవిడ్ యాక్టివ్ కేసుల సంఖ్య 4,302కు చేరినట్టు కేంద్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ తెలిపింది. గత 24 గంటల్లో ఏడుగురు మృతి చెందినట్టు సమాచారం. వీరిలో ముగ్గురు 22-27 ఏళ్ల మధ్యలో ఉన్నారని, వీరిలో శ్వాస సంబంధిత సమస్యలు, మధుమేహం వంటి సమస్యలు ఉన్నాయని చెబుతున్నారు. మహారాష్ట్రలో 4, తమిళనాడు, ఢిల్లీలో ఒక్కొక్కరు చొప్పున మరణించారు. కొవిడ్ యాక్టివ్ కేసుల్లో ముందున్న కేరళలో తాజాగా 43 కేసులు వెలుగుచూడటంతో మొత్తం కేసుల సంఖ్య 1,373కు చేరింది. పశ్చిమబెంగాల్‌లో కొత్తగా 60 కేసులు నమోదై 432కు చేరుకున్నాయి. ఢిల్లీలో కొత్తగా 64 కేసులు నమోదై 457కు చేరింది. గత కరోనా మహమ్మారి సమయంలో తీవ్ర ప్రభావం కనిపించిన మహారాష్ట్రలో కొత్తగా 16 యాక్టివ్ కేసులు నమోదు కావడంతో మొత్తం కేసుల సంఖ్య 510కి చేరింది. వ్యాధి లక్షణాలు కనిపించిన వారిలో సబ్‌వేరియంట్స్ ఎల్.7, ఎన్‌బీ.1.8.1లు వేరియంట్లుగా గుర్తించామని, అయితే ఇవి ఆందోళన కలిగించే వేరియంట్లా కాదా అనేది మానిటర్ చేస్తున్నామని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇటీవల తెలిపింది. కాగా, కొత్త సబ్ వేరియంట్లు వెలుగుచూస్తున్నప్పటికీ జేఎన్-1 వేరియంట్ ఎక్కువ మందిలో కనిపిస్తోందని, 53 శాతం పాజిటివ్ కేసుల్లో ఈ వేరియంట్ కనిపిస్తోందని అధికారులు చెబుతున్నారు. ఏప్రిల్‌లో తమిళనాడులో ఎన్‌బీ.1.8.1



వేరియంట్ కనిపించగా, ఈ నెల ప్రారంభంలో గుజరాత్‌లో నాలుగు కేసుల్లో ఎల్ఎఫ్.7 ఉన్నట్టు గుర్తించారు. ప్రజలు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, రద్దీ ప్రాంతాల్లో మాస్కులు ధరించాలని, శ్వాససంబంధిత ఇబ్బందులు, గొంతు సమస్యలు, జీర్ణాశయంలో ఇబ్బందులు ఉంటే సకాలంలో పరీక్షలు చేయించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఆసుపత్రుల్లో మాక్ డ్రిల్స్ నిర్వహించాలని రాష్ట్రాలకు కేంద్ర సూచనలిస్తోంది.

# పాక్‌కు ఆసియా అభివృద్ధి బ్యాంక్ రుణసాయం

పాకిస్థాన్‌కు ఆసియా అభివృద్ధి బ్యాంక్ 800 మిలియన్ డాలర్ల రుణం మంజూరు చేయడాన్ని భారత్ తీవ్రంగా ఖండించింది. పాక్ సైనిక వ్యయం కోసం నిధులు దుర్వినియోగం చేసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తంచేసింది. జూన్ 3న ఈ ప్యాకేజీకి ఆమోదం లభించింది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకార చర్యగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' తో గట్టిగా బదులు తీర్చుకుంది. ఆ నేపథ్యంలో రెండుదేశాల మధ్య యుద్ధవాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. తరుణంలో పాకిస్థాన్‌కు రుణం ఇవ్వకూడదని భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి 1 బిలియన్ డాలర్ల నిధులు (దాదాపు రూ.8,540 కోట్లు) మంజూరయ్యాయి. ఎక్స్‌టెండెడ్ ఫండ్ ఫెసిలిటీ కింద ఈ మొత్తాన్ని ఇవ్వడానికి ఐఎంఎఫ్ ఆమోదం తెలిపింది. పాక్‌కు నిధులు మంజూరు చేస్తే పరోక్షంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహించినట్లే అవుతుందని.. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఐఎంఎఫ్ పాక్‌కు నిధులు సమకూర్చుడంపై పునరాలోచిం చాలని భారత ప్రభుత్వం కోరిన సంగతి తెలిసిందే.



## విజయోత్సవాల్లో ఘోర విషాదం!



బెంగళూరు: రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయోత్సవ కార్యక్రమం సందర్భంగా పెను విషాదం చోటు చేసుకుంది. 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ ఆర్సీబీ.. ఐపీఎల్‌లో తొలి టైటిల్ సాధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ జట్టుకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో స్టేడియం వద్దకు వేలాదిగా అభిమానులు తరలివచ్చారు. స్టేడియం గేట్లు, సమీపంలోని గోడలు, చెట్లు ఎక్కారు. గేట్-2 నుంచి స్టేడియంలోకి వెళ్లేందుకు ఒక్కసారిగా దూసుకెళ్లారు. అభిమానులను అదుపు చేసేందుకు పోలీసులు లాఠీఛార్జి చేయాల్సి వచ్చింది. దీంతో ఒక్కసారిగా తోపులాట జరిగింది. ఈ ఘటనలో 10 మంది మృతి చెందగా, 50 మందికిపైగా గాయపడ్డారు. క్షతగాత్రులను సమీపంలోని వివిధ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల్లో ఆరుగురు పురుషులు, నలుగురు మహిళలు ఉన్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్.. ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. తొక్కిసలాట ఘటనతో ఆర్సీబీ క్రీడాకారులకు సన్మాన కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలిపివేశారు. చిన్నస్వామి స్టేడియంవైపు వెళ్లే మెట్రో, ఇతర వాహనాలను నిలిపివేశారు.

### బెంగళూరు విమానాశ్రయంలో ఘనస్వాగతం..

ఎన్నో పరాభవాల తర్వాత ఆర్సీబీ కల నెరవేరడంతో దేశవ్యాప్తంగా బెంగళూరు టీమ్ అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు. ఆర్సీబీ టీమ్ ట్రోఫీతో తొలిసారి బెంగళూరుకు రాగా.. ఫ్యాన్స్ ఘన స్వాగతం పలికారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ విమానాశ్రయానికి వెళ్లి ఆర్సీబీ జట్టుకు స్వాగతం పలికారు. విరాట్ కోహ్లీ, కృనాల్ పాండ్య, టిమ్ డేవిడ్, దినేశ్ కార్తిక్‌లకు ఆయన పుష్పగుచ్ఛం అందించి వెల్‌కమ్ చెప్పారు. అనంతరం బెంగళూరు జట్టు ప్రత్యేక బస్సులో విధాన సౌధకు చేరుకుంది. ఈ క్రమంలో వేలాది అభిమానులు ఆర్సీబీ జెండాలు చేతబూని విధాన సౌధ వద్దకు చేరుకున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా 'ఎర్రసముద్రాన్ని' తలపించింది. ఆర్సీబీ ఆటగాళ్లు బస్సులో వస్తున్న మార్గంలోనూ అభిమానులు సందడి చేశారు.

## కుల గణనపై కేంద్రం కీలక నిర్ణయం



**న్యూఢిల్లీ:** జనాభా లెక్కలకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ లెక్కలు దేశాభివృద్ధికి పలు విధాలుగా దోహదపడనున్నాయి. తదుపరి దేశ జనాభా గణన 2027, మార్చి ఒకటి నుంచి ప్రారంభం కానున్నదని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. దీనిలో కుల గణనతో పాటు కీలకమైన సామాజిక, ఆర్థిక వివరాలను సేకరించనున్నారు. ఈ జనాభా గణన 2026 అక్టోబర్ నుంచే లడఖ్, జమ్ముకశ్మీర్ హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ తదితర ప్రాంతాలలో ప్రారంభం కానుంది. జనగణనను రెండు దశల్లో నిర్వహించనున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న పురుషులు, మహిళల గణాంకాలతో పాటు, వారి కులం, ఉపకులాలపై ప్రభుత్వం సమాచారం సేకరించనుంది. కులాల వారీగా జనాభా గణన చేయడం వలన ఎవరెవరికి వాస్తవంగా సరైన అవకాశాలు లభిస్తున్నాయో, ఎవరు ఇంకా వెనుకబడి ఉన్నారో లాంటి విషయాలు వెల్లడి కానున్నాయి. విద్య, ఉపాధి, ఆరోగ్యం, ప్రభుత్వ సహాయాలు తదితర అంశాల్లో సమానత్వాన్ని తీసుకొచ్చేందుకు ఇది ఎంతో కీలకంగా మారనుంది. దీని ఆధారంగానే ప్రభుత్వం విధానాలను రూపొందించాల్సి ఉంటుంది. కుల గణనకు పలు రాజకీయ పార్టీలు మద్దతునిస్తున్నాయి. దేశంలో చివరిసారి అధికారికంగా కులాల వారీగా జనాభా గణన 1931లో చేపట్టారు. ఆ తర్వాత 1941లో మళ్లీ చేయాలనుకున్నా, రెండో ప్రపంచ యుద్ధం కారణంగా కుల గణన నిర్వహించలేకపోయారు. దీంతో నాటి గణనలే ఇప్పటికీ రిఫరెన్స్ పాయింట్‌గా కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ హయాంలో 2011లో కుల గణన జరిగింది. అయితే ఇది పూర్తి వివరాలతో బయటకు రాలేదు. 1948 జనాభా చట్టం ప్రకారం వ్యక్తిగత వివరాలు గోప్యంగా ఉంచాలి. ఈ కారణంగానే నాటి గణాంకాలపై స్పష్టత రాలేదు.

## జులై 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు



**న్యూఢిల్లీ :** పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తేదీలు ఖరారయ్యాయి. జులై 21వ తేదీ నుంచి ఆగష్టు 12వ తేదీ దాకా సెషన్ ఉంటుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెన్ రిజిజు బుధవారం ప్రకటించారు. ఆపరేషన్ సింధూర్ నేపథ్యంతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని ఇండియా కూటమి డిమాండ్ చేస్తున్న వేళ.. వర్షాకాల సమావేశాల తేదీలను కేంద్రం ప్రకటించడం గమనార్హం. ఈ ఏడాది పార్లమెంట్ తొలి సమావేశం.. జనవరి 31వ తేదీన బడ్జెట్ సెషన్‌తో ప్రారంభమైంది. కాస్త విరామంతో రెండు దఫాలుగా బడ్జెట్ సమావేశాలు జరిగాయి. ఏప్రిల్ 4వ తేదీన లోక్‌సభ, రాజ్యసభల నిరవధిక వాయిదాతో ఈ ఏడాది పార్లమెంట్‌కు తొలి సమావేశాలు(బడ్జెట్) జరిగాయి.

## కుప్పకూలిన మూడంతస్తుల భవనం

**న్యూఢిల్లీ, జూన్ 04:** దేశ రాజధాని న్యూఢిల్లీలోని రోహిణి సెక్టర్ 7లో మూడంతస్తుల భవనం బుధవారం కుప్పకూలింది. ఈ ఘటనలో పలువురు వ్యక్తులు భవనం కింద శిథిలాల్లో చిక్కుకున్నట్లు తెలుస్తోంది. దీనిపై సమాచారం అందగానే ఎన్డీఆర్ఎఫ్, పోలీసులు, నగర పాలక సంస్థ సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ సహాయక చర్యలు కొనసాగుతోన్నాయి. ఈ భవనం కుప్పకూలిన ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ ఘటనపై సీనియర్ టెక్నికల్ ఆఫీసర్ పరాస్ మాట్లాడుతూ.. శిథిలాల కింద చాలా మంది చిక్కుకుని ఉండవచ్చని అభిప్రాయపడ్డారు. ఈ రోజు సాయంత్రం 4.00 గంటలకు అగ్నిమాపక సిబ్బందికి ఈ భవనం కూలినట్లు సమాచారం అందిందని.. దీంతో వారంతా ఘటన స్థలానికి కొన్ని నిమిషాల వ్యవధిలోనే చేరుకున్నారని ఉన్నతాధికారులు వివరించారు.

# నేరస్థులకు నేరగాడి అండ

-మొదటిపేజీ తరువాయి

మంత్రులతో కలిసి భోజనం చేసిన సీఎం, డిప్యూటీ సీఎం

క్యాబినెట్ సమావేశం ముగిశాక సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మంత్రులతో కలిసి భోజనం చేశారు. ఆ సమయంలో కడప మహానాడు విజయవంతం పై మంత్రులను అభినందించిన బాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గతంలో మహానాడు నిర్వహించాలంటే వేసవి సమయం కావడంతో చాలా ఇబ్బందులు పడాల్సి వచ్చేదని, స్టేజీ ఎక్కేసరికి చొక్కాలు తడిచిపోయేవని, వేడికి తట్టుకోలేక పసుపు చొక్కాలను నీళ్లలో ముంచి వేసుకున్నా ఇట్టే ఆరిపోయేవని వ్యాఖ్యానించారు. ఈసారి వాతావరణం బాగా అనుకూలించిందని, ఆహ్లాదకర వాతావరణంలో మహానాడు నిర్వహించుకోగలిగామన్నారు. కూట మి పట్ల ప్రజల్లో సానుకూలతను మహానాడు తెలియజేసిందన్నారు.



**లోకేశ్‌పై పవన్ ప్రశంసలు**

రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పిన యువగళం పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని యువనేత, మంత్రి లోకేశ్ క్యాబినెట్ సమావేశం సందర్భంగా ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు, ఇతర మంత్రులకు అందజేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. నాటి వైసీపీ రాక్షస పాలనపై ప్రజలను చైతన్యపరచడంలో యువగళం పాదయాత్ర సఫలీకృతమైందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంలో కూడా కీలకపాత్ర పోషించిందని తెలిపారు. ఆనాటి అనుభవాలను కళ్లకు కట్టినట్లుగా పుస్తక రూపంలో తేవడంపై లోకేశ్‌ను ప్రశంసించారు. అరాచకపాలన అంతమై ఇవాళ్టికి ఏడాది పూర్తయిందని.. ఆ పీడకలను ఇప్పటికీ జనం మరచిపోలేదని తెలిపారు. పాదయాత్ర అనుభవాలను లోకేశ్.. పవన్‌తో పంచుకున్నారు.

**దూకుడు పెంచండి**

ఏడాది పాలన అంతా బాగానే సాగిందని, వచ్చే ఏడాది కాలానికి పక్కా ప్రణాళిక వేసుకుని మరింత సమర్థంగా పనిచేయాలని మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేశారు. 'ప్రజా సమస్యల పరిష్కారమే మన ఎజెండా కావాలి. మరింత దూకుడు పెంచి ప్రజలతో మమేకం కావాలి. మనం అమలు చేసే ప్రతి సంక్షేమ కార్యక్రమం అంతిమ లబ్ధిదారుకు చేరేలా దృష్టి పెట్టాలి' అని సూచించారు. యోగా దినోత్సవం విజయవంతంపై ప్రస్తుతం రాష్ట్ర యంత్రాంగమంతా దృష్టిసారించిందని.. అందుచేత కూటమి సర్కారు ఏడాది విజయోత్సవాలేవీ ఇప్పుడొద్దని చెప్పారు. పీ-4 విధానం సక్రమ అమలుకు ప్రతి జిల్లాలో ప్రత్యేక వ్యవస్థ ఉండాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో ఒక కార్యాలయం ఏర్పాటు చేయాలన్నారు. దీనిని ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాలని మంత్రులకు సూచించారు. ఈ నెల 12వ తేదీలోగా ప్రతి జిల్లా కేంద్రంలో పీ-4 కోసం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

**'సీఎం దార్శనికుడు'**

ఏడాది కాలంలో 25 మంత్రివర్గ సమావేశాలు నిర్వహించామని మంత్రివర్గ సహచరులకు సీఎం వివరించారు. గత ఏడాది ఇదే రోజున ఫలితాలు వెలవడడానికి ముందు వరకూ జరిగిన వివిధ సంఘటనలను పలువురు మంత్రులు గుర్తు చేసుకున్నారు. చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడం, ఆయన పోరాటాలు వంటి అంశాలను ప్రస్తావించారు. ఈ 25 మంత్రివర్గ సమావేశాల్లో రాష్ట్ర ప్రగతికి దిశానిర్దేశం చేసే ఎన్నో కీలక, సాహసోపేత నిర్ణయాలను తీసుకున్నారని, ఆయన దార్శనికుడని ప్రశంసిస్తూ మంత్రిమండలి చప్పట్లతో అభినందించింది.

**జీవోలతో జాగ్రత్త..**

తుని రైలు దహనం కేసు అంశం క్యాబినెట్‌లో ప్రస్తావనకు వచ్చింది. ప్రతి జీవోను జాగ్రత్తగా గమనించాలని సీఎం మంత్రులను ఆదేశించారు. పొరపాటు జరిగాక సరిదిద్దుకోవడం కంటే ముందే జాగ్రత్త పడాలన్నారు. తుని కేసు నిందితులను నిర్దోషులుగా విడుదల చేస్తూ రైల్వే కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టులో అప్పీల్ చేయాలని హోం శాఖ యాంత్రికంగా జీవో ఇవ్వడం.. తమకు చెప్పకుండా చేయడంపై ప్రభుత్వ పెద్దలు ఆగ్రహం వ్యక్తంచేయడంతో దానిని ఉపసంహరించుకోవడం తెలిసిందే. ఈ తరహా పరిణామాలు ఇక పునరావృతం కాకూడదని చంద్రబాబు స్పష్టం చేశారు. జరిగిన పొరపాటుకు హోం శాఖ ముఖ్య కార్యదర్శి కుమార విశ్వజీత్ సీఎంకు క్షమాపణలు చెప్పారు.

# ఇక ఇంటినుంచే కరెంట్ బిల్లులు

**నెల్లూరు :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది.. ఇకపై ప్రజలు కరెంట్ బిల్లుల్ని చాలా సులభంగా కట్టేయొచ్చు. విద్యుత్ బిల్లులు కట్టేందుకు విద్యుత్ శాఖ కొత్త విధానాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఇకపై జస్ట్ క్యూఆర్ కోడ్ ద్వారా బిల్లులు చెల్లించవచ్చు. ఈ విధానం జూన్ నెల నుంచి వినియోగదారులకు అందుబాటులోకి వచ్చింది. గతంలో ఫోన్ పే, గూగుల్ పే వంటి వాటి ద్వారా కరెంట్ బిల్లులు కట్టే విధానాన్ని తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ క్రమంలో ప్రజలు బిల్లులు కట్టడానికి మళ్ళీ కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చింది. తాజాగా ఈ సమస్యను అధిగమించడానికి క్యూఆర్ కోడ్ విధానాన్ని తీసుకొచ్చారు. క్యూఆర్ కోడ్ ద్వారా బిల్లులు చెల్లించే విధానం వల్ల ప్రజలకు చాలా సులువు అంటున్నారు. ఈ నెలలో జారీ చేస్తున్న విద్యుత్ బిల్లుల్లో క్యూఆర్ కోడ్ ఉంటుంది.. ఆ కోడ్‌ను ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం వంటి యాప్‌ల ద్వారా స్కాన్ చేయాలి. వెంటనే బిల్లు మొత్తం కనిపిస్తుంది.. వినియోగదారుడు ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం పాస్‌వర్డ్ ఎంటర్ చేసి ఓకే చేస్తే బిల్లు చెల్లింపు పూర్తవుతుంది. ఈ సరికొత్త విధానం ప్రభుత్వ సర్వీసులకు వర్తించదని తెలుస్తోంది. బకాయిలు ఉన్న వినియోగదారులకు కూడా ఈ అవకాశం ఉండదని అధికారులు చెబుతున్నారు. అలాగే గత నెల బిల్లు చెల్లించకపోతే.. ఈ నెల బిల్లులో క్యూఆర్ కోడ్ కనిపించదంటున్నారు అధికారులు. ఈ క్యూఆర్ కోడ్‌తో ప్రజలకు విద్యుత్ సేవలను మరింత చేరువ చేసేందుకు.. ఈ కొత్త విధానాన్ని అందుబాటులోకి తెచ్చామని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వ సర్వీసులు మినహా అన్ని ప్రైవేటు సర్వీసులకు ఈ విధానం వర్తిస్తుంది.. బిల్లులు ఎలా చెల్లించాలో బిల్లు రీడర్స్ వినియోగదారులకు అవగాహన కల్పిస్తారు. క్యూఆర్ కోడ్ ద్వారా విద్యుత్ బిల్లు చెల్లించడం చాలా సులువుగా ఉందని వినియోగదారులు అంటున్నారు. ఫోన్‌పేలో డబ్బులు ఉంటే ఎప్పుడైనా బిల్లు చెల్లించవచ్చని.. దీని ద్వారా సమయం ఆదా అవుతుందంటున్నారు. బిల్లు చెల్లింపు కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం కూడా ఉండదంటున్నారు.

విద్యుత్ సేవలు వినియోగదారులకు మరింత చేరువ చేసేందుకు క్యూఆర్‌కోడ్ విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చాము అంటున్నారు అధికారులు. కరెంట్ బిల్లులు ఎలా చెల్లించాలో బిల్లు రీడర్స్ వినియోగాదారులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. మొత్తం మీద ఇకపై కరెంట్ బిల్లులు చెల్లించడం చాలా ఈజీ అయ్యింది. సింపుల్‌గా కరెంట్ బిల్లుపై ఉండే క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే సరిపోతుంది. ఇక ఎక్కడికి వెళ్లాల్సిన పని ఉండదు.. చక్కగా ఇంట్లో కూర్చుని కరెంట్ బిల్లుల్ని ప్రతి నెలా చెల్లించొచ్చు

# జగన్ అప్పుడే తొందరా...

**విజయవాడ :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ తొందరపడుతున్నారా? కూటమి ప్రభుత్వానికి వెసులుబాటు కల్పిస్తున్నారా? అంటే అవుననే అనిపిస్తుంది. జగన్ ఎన్నికలు పూర్తయి ఏడాది గడవక ముందే ఉద్యమాలు, పోరాటాలు అంటూ దిగడం, ఆందోళన కార్యక్రమాలకు పిలుపు నివ్వడం పట్ల కొంత పార్టీలోనే వ్యతిరేకత వ్యక్తమవుతుంది. ఇంత త్వరగా ఆందోళనలు చేపట్టి రోడ్డు మీదకు వెళితే జనం నుంచి రెస్పాన్స్ వచ్చినా కూటమి ప్రభుత్వాన్ని అలెర్ట్ చేసినట్లే అవుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. ఇంత తొందరెందుకు? కనీసం రెండేళ్ల పాటు అయినా ప్రభుత్వానికి కనీసం కొంత వెసులుబాటు ఇచ్చి ఉంటే అది అడ్వాంటేజీగా వైసీపీకి మారేదని అంటున్నారు ఫ్యాన్ పార్టీ లీడర్లు. జగన్ నేరుగా రోడ్డు మీదకు రాకపోయినప్పటికీ ఎన్నికల ఫలితాలు వచ్చిన ఆరు నెలలు మాత్రం మౌనంగా ఉన్నారు. తర్వాత అనేక పథకాలను అమలు చేయడం లేదంటూ ఆందోళనకు దిగారు. ఫీజు రీఎంబర్స్ మెంట్ తో పాటు రైతులకు పెట్టుబడి సాయం, ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం వంటి అనేక అంశాలపై ఆయన పిలుపు నిచ్చారు. పార్టీ నేతలు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కలెక్టర్లకు వినతి పత్రాలను అందించారు. అయితే దాని వల్ల ఉపయోగం ఏం కనిపించ లేదని వైసీపీ నేతలే అభిప్రాయపడుతున్నారు. స్థానిక సంస్థల నుంచి ప్రజా ప్రతినిధులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎన్ని కార్యక్రమాలను నిర్వహించినా వెళ్లిపోవడం ఆగడం లేదు. అనేక మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు వైసీపీ కోల్పోవాల్సి వచ్చింది. పొరుగున ఉన్న తెలంగాణలో చూసుకుంటే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బయటకు రావడం లేదు. అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లవుతున్నా ఇంకా పోరాటాలు, ఉద్యమాలంటూ హంగామా చేయడం లేదు. ప్రజలకు ఎవరేంటో తెలుసుకునే కొంత సమయం ఇవ్వాలని కేసీఆర్ తన సన్నిహితులతో అన్నారు. ఏప్రిల్ నెలలో జరిగిన బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో మినహాయించి ఆయన పెద్దగా ప్రభుత్వం పై విమర్శలు చేయడం లేదు. ప్రజల్లో అధికార పార్టీ పట్ల వ్యతిరేకత బాగా పెరిగిన తర్వాత బయటకు రావాలని కేసీఆర్ భావిస్తున్నారు. అప్పుడే పార్టీకి రాజకీయంగా లాభం చేకూరుతుందని కేసీఆర్ నమ్ముతున్నారు. అందుకే ఆయన ఫామ్ హౌస్ కే పరిమితమ య్యారు. కానీ తెలంగాణలో కేసీఆర్ అనుసరించిన వ్యూహాన్ని మాత్రం ఆంధ్రపదేశ్ లో జగన్ అమలు చేయలేకపోతున్నారు. ఎన్నికలు త్వరగా వస్తాయని తొందరపడుతున్నట్లు కనిపిస్తుంది. ఇక ఈ నెల 4వ తేదీన వెన్నుపోటు దినంగా పాటించాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని, అందుకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్యక్రమం చేపట్టాలని జగన్ కార్యాచరణ సిద్ధం చేశారు. వెన్నుపోటు దినం సరే.... నీకు వెన్నుపోటు పొడిచి వెళ్లేవారి సంగతిని గురించి పట్టించుకోకుండా, అందుకు గల కారణాలు తెలిసినా మార్పులు చేయకుండా ఉంటే ఏ కార్యక్రమం చేపట్టి ఏం లాభమని పలువురు ప్రశ్నిస్తున్నారు. మొత్తం మీద జగన్ తొందరపడుతూ నేతలను కూడా కంగారు పెడుతున్నట్లే కనిపిస్తుంది. రిజల్ట్ మాత్రం నిల్ అని చెప్పక తప్పదు.



## వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ ఎవరో రాష్ట్రమంతా తెలుసు: షర్మిల

-మొదటిపేజీ తరువాయి

వెన్నుపోటు పొడిచిన చరిత్ర ఎవరిదో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని ఆమె పరోక్షంగా జగన్‌ను ఉద్దేశించి చురకలంటించారు. ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుంటే, వాటిపై విపక్ష నేతగా పోరాడాల్సిన జగన్ పూర్తిగా విఫలమయ్యారని షర్మిల విమర్శించారు. "ఏడాది కాలంగా చంద్రబాబు ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకుండా ప్రజలను వెన్నుపోటు పొడుస్తుంటే, మళ్లీ అరచేతిలో వైకుంఠం చూపిస్తూ, పథకాలు అమలు చేయకుండా కాకమ్మ కథలు చెబుతుంటే, ప్రజల పక్షాన ప్రశ్నించాల్సిన ప్రతిపక్ష నేత జగన్ అసెంబ్లీకి వెళ్లకుండా, కూటమి హామీలపై గళం విప్పకుండా ఇంట్లో ప్రెస్ మీట్‌లు పెట్టి ప్రతిపక్ష హోదా కోసం మారాం చేయడం కూడా వెన్నుపోటే" అని ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు. లిక్కర్ స్కాంకు మీరే ఆద్యులని కూటమి దర్యాప్తు చేస్తుంటే, ఆన్‌లైన్‌లో కాకుండా నగదు రూపంలో జరిగిన మద్యం అమ్మకాలపై అసెంబ్లీ సాక్షిగా విచారణకు సిద్ధమని చెప్పే దమ్ము లేకుండా నిరసనలు చేయడం "దొంగే... దొంగ దొంగ అని అరిచినట్లుంది" అని షర్మిల తప సోదరుడు జగన్‌ను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

**చంద్రబాబు సర్కార్‌పై నిప్పులు**

ఇక, చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఏడాది పాలనను 'ఆంధ్రప్రదేశ్ ప్రజా వంచన దినం'గా షర్మిల అభివర్ణించారు. మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ కలిసి రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసం చేసిన రోజు ఇది అని ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. "పునర్ నిర్మాణం పేరుతో సంవత్సరం పాటు కాలయాపన చేసి, రాష్ట్రాన్ని గాడిన పెడుతున్నామంటూ ప్రజల చెవుల్లో కాలీఫ్లవర్లు పెట్టారు. ఎన్నికల ముందు ఊదరగొట్టిన సూపర్ సిక్స్ హామీలను పూర్తిగా గాలికి వదిలేశారు. అప్పుల సాకు చూపి అభివృద్ధి కార్యక్రమాలను అటకెక్కించి, నిధులు లేవంటూ ప్రజా సంక్షేమానికి మంగళం పాడారు" అని షర్మిల విమర్శించారు. కరెంటు బిల్లుల మోత మోగిస్తూ సామాన్యుల నడ్డి విరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విభజన హామీల ప్రస్తావనే లేదని, ప్రత్యేక హోదా గురించి కేంద్రాన్ని అడిగే ధైర్యం కూడా చంద్రబాబుకు కొరవడిందని దుయ్యబట్టారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తుంటే నోరు మెదపడం లేదని, విశాఖ ఉక్కును కాపాడతామని హామీ ఇచ్చి, 4 వేల మంది కార్మికులను రోడ్డున పడేశారని ఆరోపించారు. వివాదాస్పద వక్ఫ్ బిల్లుకు మద్దతు తెలిపి ముస్లింలకు తీరని ద్రోహం చేశారని మండిపడ్డారు.

## పరిశ్రమలు పెట్టేదాకా నిరంతర పర్యవేక్షణ

-మొదటిపేజీ తరువాయి



పెట్టుబడుల మద్దతు లభిస్తుందని తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న నేపథ్యంలో ఒక వైపు పెట్టుబడులను ఆకర్షించే కార్యక్రమాలను కొనసాగిస్తూనే, ఇప్పటికే ఒప్పందాలు కుదిరిన ప్రాజెక్టుల ప్రారంభానికి వేగవంతంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆయన ఆదేశించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ విధానాలను అనుసరిస్తున్నామని వెల్లడించారు. వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపేవారితో నేరుగా సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో మంత్రులు పి.నారాయణ, కందుల దుర్గేశ్, టీజీ భరత్, కొండపల్లి శ్రీనివాస్, కొల్లు రవీంద్ర, గొట్టిపాటి రవికుమార్, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, టూరిజం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్, ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు సీఈవో సాయికాంత్ వర్మ, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్, ఏపీఐఐసీ ఎండీ అభిషిక్త్ కిశోర్, నెడ్‌క్యాప్ ఎండీ కమలాకరబాబు, గనుల శాఖ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 'వెన్నుపోటు దినం' సక్సెస్‌పై వైఎస్ జగన్ ట్వీట్

-మొదటిపేజీ తరువాయి

ప్రజలను వెన్నుపోటు పొడిచారు. అందుకే ఈరోజు వెన్నుపోటు దినం కార్యక్రమానికి పిలుపునిచ్చాం. అన్ని వర్గాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ తీవ్ర ఆవేదన, కోపాన్ని వ్యక్తం చేశారు. ఇది కేవలం నిరసన మాత్రమే కాదు.. మోసం చేస్తే మౌనంగా ఉండరనే శక్తివంతమైన సందేశాన్ని ప్రజలు ప్రభుత్వానికి ఇచ్చారు. బాధిత ప్రజలతో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీలోని ప్రతి నాయకుడు, కార్యకర్త, ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ప్రజల న్యాయబద్ధమైన హక్కుల సాధన కోసం వైఎస్సార్‌సీపీ ఎప్పుడూ పోరాడుతూనే ఉంటుంది" అని వైఎస్ జగన్ పేర్కొన్నారు.

## అమరావతి అభివృద్ధి కోసం రెండో దశ

-మొదటిపేజీ తరువాయి

ఇలా ప్రభుత్వానికి ఊు పెరుగుతుంది అన్నారు. భూసమీకరణలో తీసుకున్న భూమిలో రైతులకు స్థలాలు కేటాయించగా సీఆర్డీఏకు 25 శాతమే మిగులుతాయన్నారు. ఎయిర్‌పోర్ట్, స్మార్ట్ ఇండస్ట్రీస్, స్పోర్ట్స్ సిటీలకు 10,000 ఎకరాలు కావాలంటే 40,000 ఎకరాలు సేకరించాల్సిన అవసరం ఉందన్నారు.

## టీటీడీ సద్గమయ..



**తిరుపతి :** విద్యార్థుల కోసం టీటీడీ వినూత్న కార్యక్రమం చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. వారిలో మానవతా విలువను పెంపొందించేందుకు 'సద్గమయ' పేరుతో కొత్త కార్యక్రమం చేపట్టనుంది. ఇందుకు సంబంధించి ఓ ప్రకటన విడుదల చేసింది. విద్యార్థుల కోసం తిరుమల తిరుపతి దేవస్థానం వినూత్నమైన కార్యక్రమాన్ని తీసుకురానుంది. దేశ భవిష్యత్తుకు పునాదులైన వారిలో?. హిందూ సనాతన ధర్మం బోధించి నైతిక విలువలను పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది. ఇందుకోసం త్వరలోనే 'సద్గమయ' అనే కార్యక్రమాన్ని చేపట్టనుంది. ఈ మేరకు టీటీడీ ఓ ప్రకటన విడుదల చేసింది. తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో టీటీడీ జేఈఓ వీరబ్రహ్మం సోమవారం అధికారులతో సమీక్షా నిర్వహించారు. ఇందులో 'సద్గమయ' కార్యక్రమంపై చర్చించారు. విద్యార్థులలో సహనం, సానుభూతి, నిజాయితీ, కరుణ, విశ్వాసం, పట్టుదల, క్రమశిక్షణ వంటి అంశాలను పెంపొందించే విధంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించాలని సూచించారు. విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా ఉండే అంశాలను శిక్షణ షెడ్యూల్‌లో చేర్చాలని ఆయన ఆదేశించారుముందుగా హెచ్ డి పీపీ కార్యదర్శి శ్రీరామ్ రఘునాథ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈ కార్యక్రమం ప్రధాన అంశాలను వివరించారు. విద్యార్థులలో నైతికత, వ్యక్తిత్వ వికాసం, సామాజిక సేవ, నైపుణ్యాలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పట్ల ప్రేమ- ఆప్యాయత- కృతజ్ఞత, కరుణ, సమగ్రతలను పెంపొందించడం వంటి అంశాలను ప్రస్తావించారు. విద్యార్థులను దేశానికి బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని వివరించారు. ఈ కార్యక్రమం మొదటగా టీటీడీ పాఠశాలల విద్యార్థులతో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

# “రాష్ట్ర ప్రజానీకాన్ని మోసగించిన సూపర్ సిక్స్ “

## వెన్నుపోటు నిరసన కార్యక్రమంలో కాకాణిపూజిత

నెల్లూరు స్వర్ణ సాగరం జూన్ 4

సూపర్ సిక్స్ పథకమంటూ రాష్ట్ర ప్రజానీకాన్ని ఎన్ డి ఏ పాలకులు మోసగించారని బుధవారం వైయస్సార్సీపి తలపెట్టిన వెన్నుపోటు నిరసన కార్యక్రమంలో భాగంగా వైఎస్ఆర్సిపి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి కాకాణిగోవర్ధన్ రెడ్డి కుమార్తె పూజిత పేర్కొన్నారు.సర్వేపల్లి నియోజకవర్గంతోపాటు జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో వైఎస్ఆర్సిపినేతలు కార్యకర్తలుఈ నిరసన

కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పూజిత మాట్లాడుతూమాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన మాట కోసం నిలబడే వ్యక్తిగా పేర్కొన్నారు తమ తండ్రి కరోనా లాంటి విపత్కర సమయంలో ప్రజలకు పథకాలను అందించారన్నారు.కూటమి పాలకులు తమ వాగ్దానాలను నిలబెట్టుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు.న్యాయస్థానాలపై తమకు నమ్మకం ఉందనిఅక్రమ కేసులు తాము ఎదుర్కొంటామన్నారుప్రజల కోసం పోరాడే



తమ తండ్రిఅక్రమ అరెస్టును ఆమె ఖండించారుఎంపీ లు మిథున్ రెడ్డి గురుమూర్తితమ తమ సందేశాలలో కూటమి ప్రభుత్వఏడాదిలోపు పాలనపై విమర్శలు గుప్పించారు.అన్ని



రంగాలలో ప్రభుత్వం విఫలమైందన్నారుఈ నిరసన కార్యక్రమంలో అధిక సంఖ్యలో వైఎస్ఆర్సిపి స్థానిక నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# “12 నెలల పాలన ప్రజారంజకం”





## జనసేన నేత బొబ్బేపల్లి

వెంకటాచలం స్వర్ణ సాగరం జూన్ 4

12 నెలల కూటమి పాలన ప్రజా రంజికంగా సాగుతున్నట్లు సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయ నేత బొబ్బేపల్లి సురేష్ నాయుడు పేర్కొన్నారు

సర్వేపల్లి నియోజకవర్గం లోని తిరుమల పాలెం గ్రామంలో సంక్రాంతి సంబరాలను నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూఅవినీతిని అంతమొందించి నేటికీ ఏడాది రాక్షస పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకున్నది నేటికీ 12 నెలలు పూర్తి అయిందన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడి రాష్ట్ర ప్రజలకే సుపరిపాలన న అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించే ప్రజా ప్రభుత్వం ఏర్పడి నేటికీ ఏడాది పూర్తి చేసుకోవడం శుభ పరిణామం అన్నారు ఈ ఏడాదిలో

కూటమి ప్రభుత్వం అనేక విజయాలను సాధించడం తోపాటు రాష్ట్రానికి రాజధాని నిర్మాణం పోలవరం ప్రాజెక్ట్ వైజాగ్ స్టీల్ ప్లాంట్ తోపాటు అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను సంవత్సర కాలంలోనే ప్రజలకి అందడం జరిగింది. చఇది మంచి ప్రభుత్వం అని ప్రజలలో ఒక ఆదరణ తో పాటు దేశంలోనే ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెట్టించే విధంగా కూటమి పరిపాలన కొనసాగుతుంది అనే విధంగా పరిపాలన ఈ సంవత్సర కాలంలో జరిగింది

చగత ప్రభుత్వంలో రోడ్లు అస్తవ్యస్తం యువత చెడు వ్యసనాలకు బానిసలై సమాజానికి కీడు చేసే విధంగా తయారు చేసింది రైతులకి గిట్టుబాటు ధరలు లేక రాజధాని లేని రాష్ట్రంగా పోలవరం ప్రాజెక్టు కనీసం పని మొదలు పెట్టినటువంటి పరిస్థితి కూడా లేదు రాష్ట్రానికి కంపెనీలు వచ్చినటువంటి పరిస్థితి కూడా లేని విధంగా పరదాలు కట్టుకొని ప్రజలలో తిరిగిన వ్యక్తిగా జగన్మోహన్ రెడ్డి పరిపాలన కొనసాగింది అవినీతి అక్రమాల బూతుల పరిపాలనకు స్వస్తి చెప్పి నేటికి ఏడాది. చకుటమి ప్రభుత్వం ప్రజల కోసం అప్పుల్లో ఉన్న ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించే విధంగా గాడిన పెట్టే విధంగా కూటమి ప్రభుత్వం పరిపాలన కొనసాగుతుంది ఇదేవిధంగా భావితరాలకు స్వర్ణాంధ్ర రాష్ట్రంగా కనీవినీ ఎరుగని రీతిలో ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని తెలియజేస్తున్నాం.మన కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచిన సందర్భంగా ఘనంగా సంబరం చేసుకుందాం..చఈ కార్యక్రమంలో AMC డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు, పినిశెట్టి మల్లికార్జున్, మండల కార్యదర్శి సందూరి శ్రీహరి, చల్లా చెంచయ్య, మణి, ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, అక్బర్ ,చిన్న, స్థానిక వీర మహిళలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలను వెన్నుపోటు పొడిచిన కూటమి ప్రభుత్వం.



నాయుడుపేట, స్వర్ణ సాగరం జూన్ 4

రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లా,మండల స్థాయిల్లో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకముగా వైసిపి తరఫున నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని శాంతియుత ర్యాలీ నిర్వహించారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు పార్టీ శ్రేణులు అందరూ కూటమి ప్రభుత్వము చేత మోసపోయిన రాష్ట్ర ప్రజల పక్షముగా నిలబడి ప్రజల గొంతును ప్రపంచానికి వినిపించేలా చేయడానికి తమ వంతు కృషి చేసి శాంతియుత ర్యాలీ నిర్వహించారు.దిక్కులు పిక్కటిల్లేలా వారి గొంతును వినిపించారు. ఈ సందర్భంగా సూళ్లూరుపేట నియోజకవర్గ మాజీ ఎంఎల్ఏ శ్రీ కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో నాయుడుపేట బస్ స్టాండ్ పక్కనే ఉన్న అంబేద్కర్ విగ్రహానికి,రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రజలందరి సమక్షంలో నాయుడుపేట అంబేద్కర్ విగ్రహం నుండి ర్యాలీ గా బయలుదేరి ఎం ఆర్ ఓ ఆఫీసుకు చేరుకుని వినతిపత్రం సమర్పించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వొచ్చి సంవత్సరం కావస్తున్నా సాధ్యపడని దొంగ హామీలను ఇచ్చి వాటిని నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని,సూపర్ సిక్స్,సూపర్ సెవెన్ పథకాలు అమలు చేస్తామని చెప్పి వాటిని అమలు పరచకుండా ప్రజలను రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని మాజీ ఎంఎల్ఏ సంజీవయ్య చంద్రబాబు,పవన్ కళ్యాణ్ పై మండిపడ్డారు. ఈ ర్యాలీలో మాజీ ఎంఎల్ఏ తోపాటు రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి శ్రీ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, సూళ్లూరుపేట నియోజక వర్గ కార్యకర్తలు,నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాణిపాక స్వామి వారి సేవలోటీటీడీ దేవస్థానం సి వి ఎస్ ఓ మురళీకృష్ణ

కాణిపాకం జూన్ 4 స్వర్ణ సాగరం



గణనాధుని సేవలో తిరుపతి తిరుమల దేవస్థానం సి వి ఎస్ ఓ మురళీకృష్ణ. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న తిరుమల తిరుపతి దేవస్థానం మురళీకృష్ణ ఐపీఎస్ స్వామి వారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్ర బాబు, సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# కాణిపాక స్వామి వారి పథకాలకు విరాళం

## ఆలయ అధికారులకు విరాళం అందజేస్తున్న దాతలు

కాణిపాకం, జూన్ 4 స్వర్ణ సాగరం



కానిపాక స్వామి వారి పథకాలకు విరాళం. కాణిపాకం శ్రీ వరసిద్ధి స్వామివారి దేవస్థానం నిత్య అన్నదానం ట్రస్ట్ విరాళం 2,00,232 రూపాయలు, మరియు గో సంరక్షణ ట్రస్ట్ కి విరాళం 1,00,116 రూపాయలు చెక్కు మొత్తం 3,00,348 రూపాయలు, దాత కే.రామకృష్ణ నాయుడు , చిత్తూరు మండలం డి. వెంగన పల్లె వాస్తవ్యులు, ఆలయ అధికారులు వీరికి దర్శన ఏర్పాట్లు చేసి అనంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితులచే ఆశీర్వాదం చేయించి అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, రవి, తదితరులు ఉన్నారు.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# “ఏడాది పాలనలో సర్వేపల్లి సస్యశ్యామలం”




## విధ్వంసం నుంచి వికాసం వైపు

## శాసనసభ్యులు సోమిరెడ్డి

నెల్లూరు స్వర్ణసాగరం జూన్ 4

ఏడాది పాలనలో సర్వేపల్లి నియోజకవర్గం సస్యశ్యామలంగా మారినట్లు శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు,గత ఎన్నికల్లో సర్వేపల్లి నియోజకవర్గంనుంచి మూడో సారి భారీ మెజార్టీతో విజయం అందుకున్న చారిత్రక ఘట్టానికి నేటికి ఏడాది. పాలనను విధ్వంసం నుంచి వికాసం వైపు మళ్లిస్తూ ప్రజలు నాకిచ్చిన ఈ అవకాశంతో ఏడాది కాలంలో రూ.121 కోట్లతో 685 పనులు చేపట్టినట్లు తెలిపారు. సర్వేపల్లి సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతానని మాటిచ్చారు. సర్వేపల్లి ప్రజానీకానికి మరోసారి ధన్యవాదములు తెలిపారు.

# మధ్యాహ్న భోజన నిర్వాహకుల శిక్షణా సమావేశం




తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం జూన్ 4

తోటపల్లి గూడూరు జిల్లా పరిషత్ హై స్కూల్లో బుధవారం మధ్యాహ్నం భోజనం ఏజెన్సీ నిర్వాహకుల శిక్షణా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజనం నిర్వాహకులు అనుసరించాల్సిన విధి విధానాలను ఈ శిక్షణా కార్యక్రమంలో ఎంఈఓ లు సూచించారు. వీరి ప్రధాన సమస్యలను అధికారులు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఎంఈఓలు వేణుగోపాల్ రెడ్డి జయ రామానాయుడు మిడ్ డే మీల్ ఏజెన్సీ జిల్లా అధ్యక్షురాలు శీనమ్మ మండల అధ్యక్షురాలు రేవతి మండల కార్యదర్శి మమత తదితరులు పాల్గొన్నారు

# గిరిజన బాలబాలికలకు ప్రోత్సాహక బహుమతులు

## యానాదిస్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్తోడ్పాటుతో

నెల్లూరు స్వర్ణసాగరం జూన్ 4



2025 10వ తరగతి పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించిన గిరిజన బాలబాలికలకు

యానాదీస్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలోనెల్లూరు జయభారత్ హాస్పిటల్ లో ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్నట్లు ఆ సంస్థ కార్యదర్శి పొట్లూరి శ్రీనివాసులు తెలిపారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు మేయర్ ఐటిడిఏ పిఓ హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు’

# రాష్ట్రంలో అరాచక పాలన అంతం ఏడాది పూర్తయిన సందర్భంగా సంబరాలు



ఐరాల ,జూన్ 4 స్వర్ణ సాగరం

ఐరాల మండల కేంద్రంలో నిర్వహించిన విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. టీడీపీ ,జనసేన,బీజేపీ, నాయకులకు, కార్యకర్తలకు ఆంధ్రప్రదేశ్ చరిత్రలో కనీవినీ ఎరుగని విజయాన్ని అందించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమమునకు పూతలపట్టు మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ వి.గిరిధర్ బాబు, ఐరాల మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జి .హరిబాబు నాయుడు,

కాణిపాకం బోర్డు చైర్మన్ మణి నాయుడు, పాతపాళ్యం సర్పంచ్ జీ, లోకేష్ రాయల్, సోఫా నాని, కాణిపాకం పంచాయతీ మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు, పూర్ణచంద్రరావు, తెలుగుదేశం పార్టీ మాజీ జెడ్పిటిసి సభ్యురాలు లతా బాబు నాయుడు,

పార్లమెంటరీ కార్యదర్శి దేవాజీ, ఎన్. శ్రీనివాసులు, పాతపాలెం గ్రామ కమిటీ అధ్యక్షుడు బి వేణుగోపాల్, కాలవ గడ్డ ప్రసాద్, జనసేన పూల ప్రభాకర్, మట్టపల్లి మునిరాజులు, వినయ్ రాయల్, లోకయ్య,జనసేన కూటమి నాయకులు, భాస్కర్, అధిక సంఖ్యలో అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొని విజయోత్సవ సంబరాలు విజయవంతం చేశారు.

# వేరుశనగ గింజల కొరతపై మంత్రి అచ్చెం నాయుడుతో ఫోన్ మాట్లాడిన పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్

ఐరాల జూన్ 4 స్వర్ణ సాగరం



ఐరాల ,పూతలపట్టు నియోజకవర్గంలో వేరుశెనగ గింజల కొరత తీవ్రంగా ఉండటంతో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెం నాయుడు తో టెలిఫోన్ ద్వారా పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ మాట్లాడారు. తక్షణమే అవసరమైన గింజలను మరింత అధికంగా అందించాలని విజ్ఞప్తి చేశారు. వేరుశెనగ విత్తనాల కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సాగు సీజన్ మొదలైనప్పటికీ సరిపడా విత్తనాలు లభించకపోవడం వల్ల వ్యవసాయ కార్యాలు నిలిచిపోయే పరిస్థితి నెలకొనిందని ఎమ్మెల్యే తెలిపారు. పూతలపట్టు నియోజకవర్గానికి అత్యవసరంగా అదనంగా విత్తనాలను తరలించాలని మంత్రి అచ్చెం నాయుడిని కోరినట్లు చెప్పారు. మంత్రి అచ్చెం నాయుడు ఈ అంశంపై సానుకూలంగా స్పందించారని, జిల్లా వ్యవసాయ అధికారులతో సంప్రదించి త్వరలోనే అవసరమైన వేరుశెనగ గింజలు పంపిణీ అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఆయన చెప్పారు.

# మండల, గ్రామ స్థాయి కమిటీల ఏర్పాటుకు చర్యలు చేపట్టండి : జిల్లా కలెక్టర్

## అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు చొరవ చూపండి.

చిత్తూరు, స్వర్ణ సాగరం,జూన్ 04

ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం ద్వారా రాయితీతో సోలార్ రూఫ్ టాఫ్ నిర్మించుకోవడం పై మరింత అవగాహన కల్పించడంతో పాటు వీటి ఏర్పాటుకు మండల,గ్రామ స్థాయి కమిటీల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ట్రాన్స్ కో, నెడ్ క్యాప్ అధికారులను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు.బుధవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం అమలుకు సంబంధించి ట్రాన్స్ కో, నెడ్ క్యాప్, జిల్లా పరిషత్, రెస్కో, డిఆర్డిఏ, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరితో కలసి రెండవ జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోలార్ రూఫ్ టాఫ్ ద్వారా ఉత్పత్తి చేసే విద్యుత్ తో ఇంటి అవసరాలను తీర్చుకోవడంతో పాటు మిగులు విద్యుత్ ను తిరిగి గ్రిడ్ కు అమ్ముకోవడం ద్వారా ఆదాయం పొందవచ్చునని, ఈ విషయం పై అవగాహన ఉన్నప్పటికీ మొదట మొత్తం నగదును చెల్లించి తరువాత ప్రభుత్వం రాయితీ పొందే అంశం పై వినియోగదారులకు ఉన్న సందేహాలను పూర్తి స్థాయిలో నివృత్తి చేసేందుకు మండల, గ్రామ స్థాయిలో కమిటీ లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మండల స్థాయి కమిటీలో డిఆర్డిఏ ఏపిఓ లు, ట్రాన్స్ కో ఏ ఈ లు, బ్యాంకర్లు ఒక కమిటీ గా ఏర్పాటు కావాలని, అలాగే గ్రామ స్థాయిలో కూడా సచివాలయ సిబ్బంది డిఆర్డిఏ, మెప్మా వారి సిబ్బంది తో సంబంధిత బ్యాంకుల అధికారులతో కమిటీలు ఏర్పాటు కావాలన్నారు. సోలార్ రూఫ్ టాఫ్ ఏర్పాటు చేసుకునేందుకు ఆసక్తి ఉన్న వినియోగదారులకు వ్యక్తిగతంగా కమిటీ వారు మాట్లాడి వారికి అవసరమైన ఋణ సహాయం నిమిత్తం సంఘాల లోని మహిళలకు స్త్రీ నిధి, ఉన్నతి, బ్యాంక్ ల ద్వారా అందించేందుకు చర్యలు చేపట్టడంలో భాగంగా మొదట కమిటీల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో అవకాశమున్న మేర సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు అన్ని



శాఖల జిల్లా అధికారులు చొరవ చూపాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ట్రాన్స్ కో ఎస్ ఈ ఇస్మాయిల్, నెడ్ క్యాప్ డెవలప్మెంట్ ఆఫీసర్ అబ్దుల్ గయాజ్, జెడ్పి సిఈఓ రవి కుమార్ నాయుడు, డిఆర్డిఏ పిడి శ్రీదేవి, డి పి ఓ సుధాకర్ రావు,రెస్కో ఎండి సోమ శేఖర్, కమిటీ సభ్యులు బంగారుపాలెం జెడ్ పి టి సి సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను అంగన్వాడీలు జయప్రదం చేయాలి

## జనరల్ బాఢి సమావేశంలో యూనియన్ గౌరవ అధ్యక్షుడు వాడ గంగరాజు పిలుపు

కుప్పం స్వర్ణసాగరం న్యూస్



కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, అంగన్వాడీలకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని జూలై 9న జరిగే సమ్మెను అంగన్వాడి లందరూ పాల్గొని జయప్రదం చేయాలని బుధవారం కుప్పం అంగన్వాడీల జనరల్ బాడీ సమావేశంలో యూనియన్ గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు పిలుపునిచ్చారు. ఈ సమావేశం యూనియన్ జిల్లా అధ్యక్షురాలు లలిత అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన యూనియన్ గౌరవ అధ్యక్షుడు వాడ గంగరాజు మాట్లాడుతూ ఐసిడిఎస్ ఏర్పాటు చేసి 50 సంవత్సరాలు పూర్తి అవుతున్నప్పటికీ సంస్థాగతం చేయాలని అంగన్వాఇడీలకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకుండా నిర్లక్ష్యం చేయడం దారుణం అన్నారు ఐసిడిఎస్ లక్ష్యం నెరవేరడంలో కీలక పాత్ర పోషిస్తున్న అంగన్వాడీల వేతనాలు పెంచకపోవడం ఏమిటి అని ప్రశ్నించారు. అంగనవాడి సెంటర్లను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే ఆలోచన వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం పై ఒత్తిడి తీసుకువచ్చి అంగన్వాడీలకు వేతనాలు పెరిగే విధంగా కృషి చేయాలని కోరారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను ప్రస్తుత ప్రభుత్వం అమలు చేయాలని తెలంగాణలో లాగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్ గా మార్చే జీవోలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పని భారం తగ్గించి, అన్ని రకాల యాప్ లను రద్దు చేసి ఒకే యాప్ పెట్టాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారికి అందరికీ సూపర్వైజర్ పోస్టు ఇవ్వాలని డిమాండ్ చేశారు సమస్యలు పరిష్కారం కోసం అంగన్వాడీలందరూ ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. జూలై 9న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో అంగన్వాడీలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అంగన్వాడీ యూనియన్ సీనియర్ నాయకురాలు ప్రమీల,ప్రాజెక్టు కార్యదర్శి సరళ నాయకులు కస్తూరి, మునిరత్న, అనిత, భారతి, కృష్ణవేణి, లక్ష్మి, నందిని, లావణ్య, కాంచన లతోపాటు పెద్ద సంఖ్యలో అంగన్వాడీలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన నడుస్తుంది.



కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 04

రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన నడుస్తుందని ఒంగోలు పార్లమెంటు వైసిపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. వైసిపి పార్టీ అధ్యక్షుడు మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం వైసిపి తలపెట్టిన వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నేటి వరకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా అమలు చేయకుండా ప్రజలను మోసం చేసి అనేక ఇబ్బందులు గురించేసిందన్నారు. అనంతరం కనిగిరి ఆర్టీవో కార్యాలయంలో ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాజీ ఏఎంసీ చైర్మన్ సల్మాన్ రాజ్ మాజీ పీడీసీసీ చైర్మన్ వై ఎం ప్రసాద్ రెడ్డి కనిగిరి జెడ్పిటిసి కస్తూరి రెడ్డి వైసిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కటికల వెంకటరత్నం,డాక్టర్స్ విభాగ అధ్యక్షుడు డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి డాక్టర్ నాయబ్ రసూల్ కనిగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి మాణిక్యరావ్ కౌన్సిలర్ తమ్మనేని సుజాత దేవరాజు నాగమణి షకీలా భారతి ఎంపీటీసీలు జడ్పీటీసీలు వాటి వైసిపి అభిమానులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కులగణన పై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు పట్ల హర్ష వ్యక్తం





కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 04

దేశవ్యాప్తంగా కుల గణన పై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం పట్ల కనిగిరి నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులగణన పై కేంద్ర ప్రభుత్వం ఆలస్యంగా నాయన చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు ప్రధాని నరేంద్ర మోడీకి కేంద్ర కాబినెట్ మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేసినప్పుడే అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందరికీ అందుతాయని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే నాయబ్ రసూల్, ఈర్ల విజయరామరాజు,బీసీ సంఘ సీనియర్ నాయకులు దేవరాజు గట్టు శివకాశయ్య,గౌరవ అధ్యక్షులు బొప్పరాజు సుబ్బరాజు, బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు ద్రోణాదుల చెంచులు, రజక సంఘం నాయకులు ఉప్పలపాటి కొండయ్య తదితరులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

# ఏనుగుల దాడిలో మృతి చెందిన గణపతి యాదవ్ కు ఎమ్మెల్యే మురళీమోహన్ నివాళి





## రాష్ట్ర ప్రభుత్వం సాగరం భాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

ఐరాల ,జూన్ 4 స్వర్ణ సాగరం

ఐరాల మండలం, నాగావాండ్లపల్లి గ్రామంలో ఏనుగు దాడిలో మృతి చెందిన రైతు గణపతి యాదవ్? మృతిదేహానికి పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ నివాళ్ళు అర్పించారు. పొలం వద్ద నిద్రిస్తున్న గణపతి యాదవ్ పై నిన్న రాత్రి ఏనుగు దాడి చేసిన చంపేసిన విషయం తెలుసుకున్న పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ నాగవాండ్లపల్లె గ్రామానికి చేరుకుని గణపతి యాదవ్? మృతదేహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం గణపతి యాదవ్ కుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వం తరపు నుంచి తక్షణ సాయం క్రింద 5 లక్షల రూపాయల చెక్ ను అందజేశారు. భాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఏనుగు దాడి ఘటనపై అటవీ శాఖ అధికారులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. అటవీ సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దారి తప్పి జనావాసాల్లోకి వస్తున్న ఏనుగుల గుంపులను తిరిగి అటవీ ప్రాంతంలోకి పంపడంలో మరింత సమర్ధవంతంగా వ్యవహరించాలని అటవీ శాఖ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. గ్రామీణ ప్రాంత ప్రజల ప్రాణ రక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. తక్షణ సాయం క్రింద భాధిత కుటుంబానికి ఐదు లక్షల రూపాయల చెక్ ను రాష్ట్ర ప్రభుత్వం తరపున అందజేయడం జరిగిందని, రెండో విడతలో మరో ఐదు లక్షల రూపాయలు భాధిత కుటుంబానికి అందిస్తామని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్వో భరణి, అటవీ శాఖ సిబ్బంది,మండల అధ్యక్షుడు జి .హరిబాబు నాయుడు, మాజీ మండలాధ్యక్షుడు వి . గిరిధర్ బాబు, కాణిపాకం ఆలయ మాజీ చైర్మన్ మనీ నాయుడు, ఐరాల మండలం మాజీ జెడ్పిటిసి ఎం. లత, సభాపతి, చలపతి, మండలంలోని కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అంగనవాడి పరిధిలోని ప్రతి ఒక్క పిల్లలు అంగన్వాడీలో ఉండాలి సిడిపిఓ నిర్మల



స్వర్ణసాగరం తవణంపల్లి జూన్-4

తవణంపల్లి మండల కేంద్రం తవణంపల్లి మండల సమైక్య వెలుగు కార్యాలయంలో అంగనవాడి కార్యకర్తలు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అంగన్వాడి సిడిపిఓ నిర్మల పాల్గొని ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి పరిధిలోని అంగన్వాడి పిల్లలు ప్రతి ఒక్కరు హాజరుకావాలని పిల్లలు న్యూట్రిషన్ తగ్గకుండా న్యూట్రిషన్ పెరుగుదల పిల్లలు ఆరోగ్యం అభివృద్ధి చెందాలని అంగనవాడి సెంటర్ కి సెలవులు లేదని సెలవులు ఉన్న సమయంలో కూడా అంగన్వాడి సెంటర్ పనిచేస్తుందని పిల్లలను రోజు మానిటీరింగ్ చేయాలని తల్లిదండ్రులకు పిల్లల ఆరోగ్యం పెరుగుదల గూర్చి తెలియజేయాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో మండలంలోని అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుపరిపాలన దినోత్సవ సంబరాలు...



ఆంధ్రప్రదేశ్ కు పీడ విరగడై సరిగ్గా ఏడాది...

బుచ్చి నాయుడు కండ్రిగ స్వర్ణ సాగరం జూన్ 4

వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడి, ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఓట్లతో జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పి, కూటమి ప్రభుత్వ సుపరిపాలనను అధికారంలోకి తెచ్చుకొని ఆంధ్రప్రదేశ్ ప్రజలు సుఖ సంతోషాలతో, సంక్షేమం, అభివృద్ధి వైపు రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న కూటమి ప్రభుత్వ సుపరిపాలనను అందిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వానికి ధన్యవాదములు తెలియజేస్తూ బుచ్చి నాయుడు కండ్రిగ కార్యకర్తలు,నాయకులు బాణా సంచాలు పేల్చి, దీపాలు వెలిగించి, కొవ్వొత్తులు ఫ్ల కార్డులు చేతబట్టి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముని చంద్ర నాయుడు, రవినాయుడు, కార్తీక్ నాయుడు, రామనాథం, మనోహర్ ఇంకా పెద్ద ఎత్తున కూటమి అభిమానులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు..

# మధ్యాహ్నం భోజన నిర్వహకులకు శిక్షణ




పెళ్లకూరు స్వర్ణసాగరం జూన్ 4.

మండల కేంద్రమైన పెళ్ళకూరులో మధ్యాహ్న భోజన నిర్వాహకులకు స్థానిక మండల విద్యాశాఖ అధికారి శంకరయ్య బుధవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఒకరోజు శిక్షణ కార్యక్రమం లో భాగంగా విద్యాశాఖాధికారి శంకరయ్య ఆధ్వర్యాన డి ఆర్ పి రోజా మాట్లాడుతూ పి ఎం పోషణ్ మధ్యాహ్న భోజనం సంబంధించిపాఠశాల విద్యార్థులకు నాణ్యమైన న్యూట్రిషన్ ఫుడ్ ఎలా తయారుచేసి అందించాల, వాటిని శుచి, శుభ్రత తయారు చేసి ఎలా అందించాలో నిర్వాహకులకు క్షుణ్ణంగా వివరించారు. తద్వారా విద్యార్థులు ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు, మంచి విద్యను విద్యార్థులు అందుకోవడానికి అవకాశం లభిస్తుందని తెలిపారు. అనంతరం కుమారి రోజా ఎండిఎంకి సంబంధించి డిజిటలైజేషన్ చిత్రాల ద్వారా నిర్వాహకులకు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మండలంలోని మధ్యాహ్న భోజన నిర్వాహకులు పాల్గొన్నారు.

# వెన్నుపోటుకు అసలైన ఉదాహరణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ

కోట స్వర్ణసాగరం జూన్ 4



వెన్నుపోటు అనే పదానికి అసలైన ఉదాహరణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ,ఆ పార్టీ ప్రభుత్వం అని తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూపిలి రాధాకృష్ణారెడ్డి పేర్కొన్నారు. గత ఏడాది జరిగిన ఎన్నికలలో రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏకి 93 శాతం అసెంబ్లీ సీట్లతో ఘనవిజయాన్ని అందించిన జూన్ 4వ తేదీని వైకాపా వారు వెన్నుపోటు దినోత్సవంగా జరుపుకోవాలని పిలుపునివ్వడం పట్ల పత్రికా ప్రకటన ద్వారా స్పందిస్తూ 2019లో అమలు సాధ్యం కానీ అనేక హామీలతో రాష్ట్ర ప్రజలను నమ్మించి 151 సీట్లు సాధించి నమ్మి ఓటు వేసిన రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా వంచించి వేధించి ఆటవిక పాలనను అందించిన వైకాపా కి వెన్నుపోటు అనే పదం ఉచ్చరించే హక్కు కూడా లేదన్నారు.వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలను పూర్తిగా తగ్గించేస్తానని చెప్పిన మాటతో మొదలైన అబద్దాలు సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేయకపోవడం,ఉద్యోగులకు సిపిఎస్ విధానాన్ని రద్దు చేయకపోవడం,45 సంవత్సరాలు పూర్తయిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మహిళలకు పింఛను ఇస్తానన్న హామీని గాలికి వదిలేయడం,నిరుద్యోగులకు ప్రతి ఏడాది జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మాట తప్పడం,రైతన్నలకు ప్రత్యేక 12,500 ఇస్తామని ఆ మాటకు కట్టు పడకపోవడం,ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి ధరల హెచ్చుతగ్గులను నియంత్రిస్తామన్న హామీ నెరవేర్చకపోవడం తాము అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోగా అగ్రిగోల్డ్ బాధితులకు రావాల్సిన పూర్తి సొమ్మును చెల్లిస్తామని చెప్పి దగా చేయడం, ఉద్యోగులకు క్రమంగా డీఏ లను ప్రకటిస్తామని మోసం చేయడం వంటివి వైకాపా పాలనలో రాష్ట్ర ప్రజలకు పొడిచిన వెన్నుపోట్లని చెప్పారు.తన సొంత బాబాయిని సొంత మనుషులే హత్య చేస్తే ఆ హత్యా నేరాన్ని అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై నెట్టి సానుభూతి పొందడం తాను జైల్లో ఉన్నప్పుడు అండగా ఉన్న తల్లి విజయమ్మను పాదయాత్ర చేసి పార్టీని నిలబెట్టిన చెల్లి వైయస్ షర్మిలను,మేనల్లుళ్లను, బావను,మోసం చేసి కోర్టుకీడ్చిన వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైకాపా లో పనిచేస్తున్న నాయకులు ఎవరైనా కూడా వెన్నుపోటు అనే పదాన్ని వాడడం సిగ్గుచేటు అన్నారు.2019- 24 మధ్య రాష్ట్రంలో సాగిన అప్రజాస్వామిక,రాజ్యాంగ విరుద్ధ,అణిచివేతపూర్వక,సహజ వనరులు దోపిడీకి గురైన,అవినీతి మయమైన,అణచివేతతో కూడిన ఆటవిక పాలనకు విరక్తి చెంది రాష్ట్ర ప్రజలు ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 93% స్థానాలతో ఎన్డీఏ కూటమికి ఘనవిజయం వచ్చే గూర్చిన విషయం తెలిసిందేనన్నారు.

వైకాపా ప్రభుత్వం 10 లక్షల కోట్లకు పైగా అప్పుచేసి రాష్ట్రాన్ని సంక్షోభంలో నెట్టి వెళ్లిన క్రమంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు గత ఏడాది దీపావళి సందర్భంగా మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్ల పథకాన్ని ప్రారంభించడం జరిగిందని జూన్ నెలలో ఎంతమంది పిల్లలు ఉన్నా 15000 రూపాయలు వంతన వారి తల్లుల అకౌంట్లో వేయడం జరుగుతుందని జూలై నెలలో కేంద్రం ఇచ్చే వాటా తో కలిపి రాష్ట్ర ప్రభుత్వ వాటాగా అన్నదాత సుఖీభవ సొమ్మును కూడా రైతుల అకౌంట్లో వేయడం జరుగుతుందని ఆగస్టు నెల 15వ తేదీ నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించబడుతుందని ప్రకటించినప్పటికీ తాము ఒత్తిడి చేసినందు వల్ల సూపర్ సిక్స్ పథకాలు అమలు చేశారని చెప్పుకోవాలనుకునే అత్యంత హీనమైన ఆలోచనకు అనుగుణంగా వైకాపా జూన్ 4వ తేదీన వెన్నుపోటు కార్యక్రమం పేరుతో తమ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేసిందన్నారు. సామాజిక పింఛన్లను వృద్ధులకు వితంతువులకు గతంలో ఉన్న మూడు వేల నుండి 4వేలకు పెంచడం, వికలాంగుల పింఛన్లు 3000 నుండి 6000 కు పెంచడం, కదల్లేని స్థితిలో ఉన్న వారి పింఛన్లను 5000 నుండి పదిహేను వేల రూపాయలకి పెంచి ప్రతి నెల ఒకటవ తేదీన సక్రమంగా సంపూర్ణంగా అందించడం జరుగుతుందన్నారు. గత వైకాపా పాలనలో అక్రమాలకు పాల్పడిన వైకాపా నాయకులు, అప్పటి మంత్రులు శాసనసభ్యులు, అప్పటి అధికారులు వరుసగా రిమాండ్కు తరలింపబడుతున్న స్థితిలో ప్రజల దృష్టిని మళ్లించేందుకు వైకాపా ఎన్ని కపట నాటకాలు ఆడినా కూడా రాష్ట్ర ప్రజలు నమ్మే స్థితిలో లేరని రాధాకృష్ణారెడ్డి స్పష్టం చేశారు.

# సిపిఐ ప్రకాశం జిల్లా దర్శిలో జరుగు మహాసభలను జయప్రదం చేయాలి

## కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు ఎనుబరి రవీంద్రబాబు

కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 04

సిపిఐ జిల్లా మహాసభలు జూన్ 21 22 తేదీలలో దర్శి నందు నిర్వహిస్తున్నందున పార్టీ కార్యకర్తలు తప్పనిసరిగా హాజరై పార్టీ విధివిధానాలను తీసుకోబోవు నిర్ణయాలను ప్రతి ఒక్కరూ తెలియవలసినటువంటి అవసరం ఉందని ఆయన అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అనేక హామీలను ఇచ్చి వాటిని అమలు మాత్రం నడిచిందని ప్రజలకు ఉచిత హామీలతో ఎన్నికలలో అధికారాన్ని చేపట్టిన తెలుగుదేశం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నీతులు చెబుతున్నారని నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలు సంపాదనే పరమావిదుగా మట్టి ఇసుక, అసైన్మెంట్ భూముల మీద వేల కోట్లు సంపాదిస్తున్నారని అన్నారు. తెలుగుదేశం కార్యకర్తలను సైతం లెక్కచేయని పరిస్థితిలో నియోజకవర్గంలోని ఎమ్మెల్యేలు ఉన్నారని ఆయన అన్నారు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు అయ్యే విధంగా కమ్యూనిస్టు కార్యకర్తలు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని ఆయన అన్నారు రాష్ట్రంలో కులం, మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారని ఇటువంటి రాజకీయాలు ఎంతో కాలం నిలబడవని ఆయన అన్నారు. సిపిఐ కనిగిరి నియోజకవర్గం కార్యదర్శి కామ్రేడ్ సయ్యద్ యాసిన్ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ శాఖలు ఉన్న ప్రాంతాలలో సమావేశాలు కచ్చితంగా జరగాలని శాఖల ద్వారా మాత్రమే కమ్యూనిస్టు పార్టీ బలోపేతం సాధ్యమవుతుందని వారన్నారు నియోజక వర్గ లోని కొన్ని మండలాలలో కార్యదర్శులను త్వరలోనే నియమించేందుకు చర్యలు చేపడతామని అందుకు కావలసిన ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని ఆయన తెలిపారు.ప్రతి కార్యకర్త నిబంధనతో కమ్యూనిస్టు పార్టీ జెండా పట్టి సిద్ధాంతాన్ని భుజాన వేసుకొని నడవవలసిన అవసరం ఉందని అన్నారు.రాష్ట్ర మహాసభలను ఘనంగా నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ డి మౌలాలి, నియోజకవర్గ సహాయ కార్యదర్శులు వజ్రాల సుబ్బారావు,పందిటి మోహన్, కనిగిరి మండల కార్యదర్శి జి పి రామారావు, పామూరు మండల కార్యదర్శి పోతుల ప్రభాకర్,పుట్ట సుబ్బారావు, ఎస్ డి మౌలాలి,ఉస్తేల వెలుగొండయ్య,పవన్ కళ్యాణ్, ఎస్ టి యు మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బృంగి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.




# ఎన్నికల ముందు గొల్ల కురుమలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



## గ్రామ గొర్రెలు, మేకల సహకార సంఘం (సొసైటీ) ఎన్నికలు నిర్వహించాలి

## జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్

స్వర్ణసాగరం డోర్నకల్ జూన్ 04

ఎన్నికల ముందు కాంగ్రెస్ గొల్ల కురుమలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం డోర్నకల్ మండల కేంద్రంలో అశోక్ భవనంలో నిర్వహించిన గొర్రెలు మేకల పెంపకందారుల సంఘం డోర్నకల్ మండల సదస్సు మండల అధ్యక్షులు నూకల లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా జిఎంపిఎస్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు పయ్యావుల మల్లయ్య, బొల్లం అశోక్, పాల్గొని మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు గొల్ల కురుమలకు రెండు లక్షల రూపాయలతో గొర్రెల కొనుగోలుకు నగదు బదిలీ చేస్తామన్నారని అలాగే సొసైటీ సభ్యులు ఎవరైనా ప్రమాదవశాత్తు చనిపోతే ఆరు లక్షల రూపాయల నష్టపరిహారం ఇస్తామని హామీలు ఇచ్చి 20 నెలలు గడుస్తున్నప్పటికీ హామీలు నెరవేర్చడానికి ప్రభుత్వంలో ఏ ఎలాంటి స్పందన లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పశుసంవర్ధక శాఖకు మంత్రిని కేటాయించలేదని ఇప్పటికైనా మంత్రి ని కేటాయించాలన్నారు. గ్రామాలలో గొర్రెలు, గ్రామాల మేకల పెంపకం దార్ల సహకార సంఘాల (సొసైటీల) ఎన్నికలు గడువు దాటిపోయి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కూడా ఎన్నికలు నిర్వహించడం లేదు. దానివలన గ్రామ సొసైటీలు కుంటుపడుతున్నాయని, వెంటనే గ్రామ సొసైటీ ఎన్నికలు నిర్వహించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. జీవాలకు సరిపోను నట్టల మందులు, ఇతర వ్యాక్సిన్లకు సరిపోను నిధులు కేటాయించాలన్నరు. గొర్రెల పెంపకం దారులకు ఇచ్చిన జీవోలను గ్రామస్థాయిలో అమలు చేసే విధంగా చూడాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం స్పందించి పై సమస్యలన్నిటిని పరిష్కరించాలని లేని యెడల జిఎంపిఎస్ ఆధ్వర్యంలో దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేశబోయిన మల్లేశం, నూకల ఉపేందర్, అయోధ్య రామయ్య, మీగడ లింగయ్య, సత్తి ధోని, ఉప్పనపల్లి శ్రీనివాస్, దాసరి మల్లేశం, పసుల పుల్లయ్య ,బొల్లం ఐలయ్య, బసన బోయిన అప్పారావు, చిన్నాల నాగయ్య, ఒట్టే మల్లయ్య, సోమనబోయిన వెంకన్న, కానబోయిన వెంకన్న, బడేటి రాజేష్ ,జిక్కుల వీరబాబు, బచ్చనబోయిన అనిల్ ,వేల్పుల లచ్చయ్య, జక్కుల ఐలయ్య, మాదాల శ్రీనివాస్,తదితరులు ఉన్నారు

# 11కి పరిమితం చేసిన జ్ఞానోదయం లేదు




పెళ్లకూరు స్వర్ణసాగరం జూన్ 4.

రాష్ట్ర ప్రజలు గత జగన్ పాలనకు చరమగీతం పాడి 11 సీట్లకు పరిమితం చేసినప్పటికీ ఆ పార్టీ నాయకులకు జ్ఞానోదయం కలగలేదని తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వేలూరు మురళీకృష్ణ రెడ్డి ఘాటుగా విమర్శించారు. బుధవారం స్వర్ణముఖి సిస్టం మాజీ చైర్మన్ పేరు రమేష్ నాయుడు, సర్పంచ్ దేవా రెడ్డి నాగేంద్ర రెడ్డి తో కలిసి ఆయన మాట్లాడారు. వెన్నుపోటు దినం పేరుతో వైకాపా నేతలు నిరసనలు చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని విమర్శించారు. గత జగన్ ప్రభుత్వంలో రాష్ట్రంలో ఒక్క అభివృద్ధి పని కూడా చేయకుండా ప్రజలందరూ అనేక కష్టాలు పడాల్సిన దుస్థితి నెలకొందని వివరించారు. తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనుభవం రాష్ట్ర అభివృద్ధికి, రాష్ట్ర ప్రజల శ్రేయస్సుకు చాలా ముఖ్యమని గ్రహించిన ప్రజలు తెలుగుదేశం పార్టీకి బ్రహ్మరథం పట్టి దీవించారని వివరించారు. జగన్ పాలనలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని అవినీతి అక్రమాలకు పాల్పడిన ఆ పార్టీ శ్రేణులు అంతా వికృతంగా వ్యవహరించడం రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర రాజధాని, పోలవరం ప్రాజెక్టు తో పాటు రాష్ట్ర అభివృద్ధి ద్వేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తున్నట్లు వెల్లడించారు.

# జగనన్న కాలనీల పేరుతో వైసీపీ నేతలు ప్లాట్లు అమ్ముకున్నారు

- బుచ్చిరెడ్డిపాలెం సమగ్రాభివృద్దే నా ధ్యేయం.
- సంక్షేమం అభివృద్ధి చంద్రబాబుకే సాధ్యం.
- ఎన్నికల సందర్భంగా చేసిన ప్రతి హామీ అమలు చేస్తాం.
- స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజలతో మమేమై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి.
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.

**కోవూరు, స్వర్ణ సాగరం, జూన్ 4:**

అస్తవ్యస్తమైన విధాలతో విధానాలతో గత పాలకులు రాష్ట్రాన్ని దోచుకున్నారన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. బుచ్చిరెడ్డి పాలెం పట్టణంలోని 7, 8, 9 వార్డులలో నిర్వహించిన పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమం సందర్భంగా ఆమె ఇల్లిలూ తిరిగి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆమె స్థానిక ప్రజా ప్రతినిధులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు గత ప్రభుత్వ హయాంలో జగనన్న కాలనీ పేరుతో జరిగిన అవకతల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. జగనన్న కాలనీలలో సామాన్యులకు ఇంటి స్థలాలు ఇవ్వకుండా వైసిపి నేతలే అమ్ముకున్నారని ఆరోపించారు. కోవూరు నియోజకవర్గం లో అనారోగ్య పీడితులకు దాదాపు 3 కోట్ల రూపాయల వరకు సీఎంఆ ర్ఎఫ్ ద్వారా అందజేసి మాన వత్వం చాటుకున్న ముఖ్యమం త్రి చంద్రబాబు నాయుడు గారికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమలు చేసిన సం క్షేమ పథకాల గురించి ఆమె ప్రజలకు వివరించారు. ఈనెల 12 న తల్లికి వందనం పథ కాన్ని అమలు చేయను న్నట్లు ఆమె తెలిపారు. ఆగస్టు నాటికి మహిళలకు ప్రభుత్వం ఉచిత



బస్సు అమలు చేయనున్నారు అని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు ప్రకటించారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణ సమగ్రాభివృద్దే తన ధ్యేయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవజ్ఞులు కాబట్టి ఖాళీ ఖజానాతో అధికారం చేపట్టిన ప్రజలకు అవసరమైన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నారని ఆమె ప్రశంసించారు. వెన్నుపోటు దినం పేరుతో ప్రజలకు వెన్నుపోటు పొడిచిన నేతలే వీదికక్కడం హాస్యాస్పదంగా ఉందని ఆమె వైసీపీ నేతలను ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, బుచ్చి పట్టణ కమిషనర్ బాలకృష్ణ, ఎంపీడీవో శ్రీహరి, మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, వైస్ చైర్మన్లు ఎరటపల్లి శివకుమార్ రెడ్డి, నశ్రీన్ ఖాన్, కౌన్సిలర్లు షేక్ రహమత్, తాళ్ల వైష్ణవి, పుట్ట లక్ష్మీకాంతమ్మ, శ్రీదేవిలతో పాటు టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు, టిడిపి నాయకులు బత్తల హరికృష్ణ, షేక్ పర్వీన్, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ జాతర్లలో పాల్గొన్న పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్..





**స్వర్ణసాగరం తవణంపల్లె జూన్-4**

పూతలపట్టు నియోజకవర్గం, తవణంపల్లె మండలం, కాణిపాకంపట్నం గ్రామంలో జరిగిన గంగమ్మ జాతరలో పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ పాల్గొన్నారు. గంగ జాతర సందర్భంగా కాణిపాకంపట్నంకు విచ్చేసిన పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ కి తవణంపల్లె మండల నాయకులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన గంగమ్మ వారిని దర్శించుకుని ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండేలా అమ్మవారి చల్లని చూపు ప్రజలపై ఉండాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తవణంపల్లె మండల అధ్యక్షులు గాలి దిలీప్ కుమార్ నాయుడు, ఐరాల మండల అధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు, యాదమరి మండల అధ్యక్షులు మురార్జీ యాదవ్, పూతలపట్టు మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి, బంగారుపాళ్యం మండల అధ్యక్షులు ఎన్.పి.ధరణీ నాయుడు మరియు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏడాది మొత్తం కుట్రలు, కుతంత్రాలతోనే పూర్తి..

ప్రజలు ఓట్లతో కాకుండా ఈవీఎంలతో గద్దె ఎక్కిన కూటమి

ప్రతి ఏడాది జూన్ 4న ఈవీఎంల దినోత్సవంగా ప్రజలు గుర్తు పెట్టుకొంటారు...

పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా నువ్వు చేసింది ఏమిటి...

తప్పిపోయిన 30వేల మంది వాలంటీర్లు ఎక్కడ?

నువ్వు ఎంక్వైరి వేయవచ్చు కదా

చిత్తశుద్ధి ఉంటే నువ్వు రాజీనామా చేసి బయటకు రా

కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి...

**కోవూరు, స్వర్ణ సాగరం, జూన్ 4:**

రాష్ట్ర ప్రజలను మోసం చేసి ఈవీఎంలతో గద్దె ఎక్కిన చంద్రబాబునాయుడు గద్దె ఎక్కిఏడాది కాలం పూర్తయిందని కుట్రలు కుతంత్రాలతోనే పూర్తయిందని కోవూరు మాజీ ఎమ్మెల్యే,రాష్ట్ర పీఏసీ సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అన్నారు. ఇచ్చిన మాట నెరవేర్చకుండాప్రజలు వెన్నుపోటు పొడిచినందుకు గాను వైఎస్సార్సీపీ జాతీయ అధ్యక్షులు వైఎస్జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం వెన్నుపోటు దినంగా కోవూరులో ర్యాలీనిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయనమాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన కక్షలు, కార్పణ్యాలు, కుట్రలు, కుతంత్రాలతో

అవినీతి అరచకాలతో సాగిందన్నారు. ఎటుచూసిన మోసం అన్నట్లుగా పాలకుల తీరుసాగిందన్నారు. ఎన్నికల ముందుసూపర్ సిక్స్ పథకాలతో ఊదరగొట్టి ప్రజలను మభ్యపెట్టిదారుణంగా మోసం చేశారన్నారు. గత ఎన్నికల ప్రచార సమయంలో ఎక్కడ ఏ విద్యార్థికనిపించిన తల్లికి వందనం కింద నీకు రూ.15వేలు, నీకు రూ.15వేలు, నీకు రూ.18వేలు అంటూమహిళల సమక్షంలో చెప్పడం జరిగిందన్నారు. ఏడాది కాలంలో ఒక్కంటే ఒక్క పథకం కూడాఅమలు చేయలేదని దుయ్యబట్టారు. ప్రశ్నించిన వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు.వాటికి నిరసనగానే వెన్నుపోటు దినాన్ని నిర్వహించామన్నారు. సిగ్గులేని ప్రభుత్వానికి ప్రజలుతగిన గుణపాఠం చెప్పే రోజు వస్తుందన్నారు. రాష్ట్రంలో 20లక్షల ఉపాధి అవకాశాలు లేదారూ.3వేలు నిరుద్యోగ భృతి అని చెప్పడం జరిగిందన్నారు. ప్రతి రైతుకు ఏటా రూ.20వేలు ఆర్థికసహాయం చేస్తామని చెప్పి రైతులను మోసం చేశారన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో 143 హామీలుఇచ్చి దారుణంగా క్షీణించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించారన్నారు. రాష్ట్రంలో యదేచ్ఛగారెడ్ బుక్ రాజ్యాంగం అమలుచేయడంతో శాంతిభద్రతలు క్షీణించాయన్నారు. దళితులు,మహిళలు, ఆడబిడ్డలకు రక్షణ కరువైందన్నారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన



నిర్వాహకమన్నారు. ఇచ్చిన హామీలపై ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చేలా కూటమి ప్రభుత్వంపై వత్తిడి తెస్తామన్నారు. రైతులకు కేంద్ర ప్రభుత్వంఇచ్చే రూ.6వేలు కాకుండా తాము రూ.20వేలు ఇస్తూ మొత్తం రూ.26వేలు పెట్టుబడి సాయం

కింద ఇస్తామని తొలుత ప్రకటించారన్నారు. దానిని తూచ్ అని ప్రతి రైతుకు రూ.20వేలుపెట్టుబడి సాయం చేస్తామని రైతులను మోసం చేయడం జరిగిందన్నారు. వరుసగా ఖరీఫ్ సీజన్దాదాపు ప్రారంభం అవుతున్న రైతులకు ఇస్తామన్న రూ.20వేలు ఊసే లేదన్నారు. దీంతో ప్రతిరైతుకు రెండేళ్ళు కలిపి రూ.40వేలు బాకీ కూటమి ప్రభుత్వం చెల్లించాలన్నారు.పవన్ కళ్యాణ్ చిత్తశుద్ది ఉంటే రాజీనామా చేయిరాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ ప్రజలకు చేసే న్యాయం ఏమి లేదని ఒకవేళ ఆయనచేస్తామన్న చంద్రబాబు నాయుడు అడ్డుపడతారని ప్రసన్నకుమార్రెడ్డి ఎద్దేవా చేశారు. పవన్కళ్యాణ్ గత ఎన్నికల ప్రచార సమయంలో 30వేలు మంది మహిళ వాలంటీర్లు కిడ్నాపుగురయ్యారని తప్పుడు ప్రచారం చేయడం జరిగిందన్నారు. ఆనాడు పవన్ కళ్యాణ్ చెప్పిందివాస్తవం అయితే ఈ రోజు ఆయన ఉప ముఖ్యమంత్రిగా ప్రభుత్వంలో ఉన్నారని ఆయనకుదమ్ము ఉంటే ఇప్పుడు విచారణ వేయాలన్నారు. పవన్ కళ్యాణ్ కుటుంబమన్న, చిరంజీవి అన్నప్రజల్లో ఒక మంచి అభిప్రాయం ఉందన్నారు. దానిని ఒమ్ము చేయకుండా రాష్ట్ర ప్రభుత్వంప్రజలకు చేస్తున్న ఆరాచకాలను నిలదీయాలన్నారు. గతంలో కాపు ఉద్యమ కారులపైన ఎన్నోఅవినీతి అక్రమాలు చేస్తే ఆ సమస్యలుపైన పోరాడాల్సింది పోయి కూటమి ప్రభుత్వానికి వంతపాడుతున్నారన్నారు. పవన్ కళ్యాణ్ ఎన్నికల సమయంలో కరపత్రాలు పట్టుకొని ప్రచారాలుచేశారన్నారు. నీకు చిత్తశుద్ధి ఉంటే ప్రజల పక్షాన నిలబడాలన్నారు. నీకు పదవీ ముఖ్యం తప్పప్రజా సమస్యలు పట్టవన్నారు. నువ్వు ఏనాడు అయితే ప్రజా సమస్యలపైన పోరాడి ప్రజలపక్షాన నిలబడుతావో నీకు ప్రజల్లో మంచి పేరు వస్తుందన్నారు. ఏడాది కాలంలో సూపర్ సిక్స్నుతుంగలో తొక్కి ఒక్క పథకం అమలుచేయలేదన్నారు. తొలుత కోవూరు బజారు సెంటర్ నుంచిఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వరకు దాదాపు 2500 మందితో నిరసన ర్యాలీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, మాసి మాజీ డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ శివునినరసింహులురెడ్డి, అనూప్ రెడ్డి, మల్లిఖార్జునరెడ్డి, జడ్పీటీసీ శ్రీలత, సర్పంచి యేడెం లక్ష్మి కుమారి, శ్రీనివాసులురెడ్డి, సతీష్ రెడ్డి, షాహుల్, దినేష్ రెడ్డి, అహమ్మద్ తో పాటు నియోజకవర్గంలోని పలువురు సీనియర్నాయకులు తదితరులు ఉన్నారు.

# వేరుశెనగ విత్తనకాయలు పంపిణీ



**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.జూన్ 4**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలము లో సబ్సిడీ పై వేరుశనగ విత్తన పంపిణీ కార్యక్రమమును గొల్లపల్లి గ్రామ సర్పంచి కోక ప్రకాష్ నాయుడు ప్రారంబించారు.ఈ సందర్భంగా బంగారుపాళ్యం మండల వ్యవసాయ అధికారి చిట్టిబాబు మాట్లాడుతూ 05.06.2025 వ తేది నుండి రైతు సేవ కేంద్రాలలో విత్తన పంపిణీ కొరకు రిజిస్ట్రేషన్లు ప్రారంభమౌతాయి. బంగారుపాళ్యం మండలానికి 1270 క్వింటాళ్ళ వేరు శనగ విత్తనాలు అన్ని రైతు సేవాకేంద్రాలకి వచ్చాయి. 30 కేజీ ల బస్తా పూర్తి ధర రూ. 2790/- కాగా సబ్సిడీ రూ. 1116/- పోను రూ. 1674/- రైతు చెల్లించవలెను. బయో మెట్రిక్ ద్వారా సబ్సిడీ వేరుశనగ విత్తనాలను తీసుకొనుటకు రైతులు అదార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకం మరియు మొబైల్ ఫోను ను తీసుకొని రావలెనని మండల వ్యవసయధికారి చిట్టిబాబు తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ధరణి నాయుడు,మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు లోకనాథ నాయుడు,మండల క్లస్టర్ ఇంచార్జి మోహన్ నాయుడు,మండల పార్టీ కార్యదర్శి జనార్దన్ గౌడ్, కొకా హరి,కమలనాథరెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు , రైతులు, రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పొడిచిన కూటమి ప్రభుత్వం




## ఎమ్మెల్సీ భరత్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**కుప్పం స్వరం సాగరం న్యూస్**

కుప్పం నియోజకవర్గంలో వైసిపి నాయకులుకూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ ర్యాలీ నిర్వహించారు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూకూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలకు రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని జూన్ 4న వెన్నుపోటు దినంగా ప్రజలకు అర్థమయ్యే విధంగా చెప్పాలని పిలుపునిచ్చారు అధినాయకుడు పిలుపుమేరకు కుప్పం నియోజకవర్గంలోని నాలుగు మండలాల వైసీపీ నాయకులతో కలిసిఎమ్మెల్సీ భరత్ తను నివాసం నుండి వైయస్సార్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు వైయస్సార్ అంబేద్కర్ విగ్రహాలకు పూలుమాలు వేశారు భరత్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంఅధికారంలోకి వచ్చి సంవత్సరం కాలం అవుతున్న సూపర్ సిక్స్ హామీల మాత్రం ఏ ఒక్కటి అమలు చేయలేదని కూటమి ప్రభుత్వం ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని ప్రజలు ఈ కూటమి ప్రభుత్వం అబద్ధాలు హామీలను నమ్మి మోసపోయారని కూటమి ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు ఇకనైనా కూటమి ప్రభుత్వం కళ్ళు తెరిచి రాష్ట్రప్రజలను మోసం చేయకుండా సూపర్ సిక్స్ హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గంలోని నాలుగు మండలాల వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నాయకత్వంలో పనిచేయటం మాకు గర్వకారణం..



## బుచ్చి చైర్ పర్సన్ మోర్ల సుప్రజ..

**కోవూరు,స్వర్ణ సాగరం,, జూన్ 5:**

బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని ఆరో వార్డులో నేడు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. పట్టణ చైర్పర్సన్ మోర్ల సుప్రజ మురళి, కౌన్సిలర్ రహమత్, వైస్ చైర్మన్లు నస్రిన్, శివకుమార్ రెడ్డి తదితర నాయకులతో కలిసి ఈ కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆరో వార్డులోని గుడిపల్లి కాల్వ కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కల్వర్టు కుంగిపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని చైర్పర్సన్ మోర్ల సుప్రజ మురళి తెలిపారు. “స్థానిక కౌన్సిలర్ రహమత్తో కలిసి ఈ విషయాన్ని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాము. ప్రజల సమస్యల పట్ల ఎమ్మెల్యే గారికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనంగా, ఆయన వెంటనే స్పందించి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి తెలియజేసి ఆయన నిధుల నుంచి కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు” అని ఆమె ప్రశంసించారు.

“సమస్యలను చెప్పిన వెంటనే పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డితో కలిసి పనిచేయడం మాకు చాలా గర్వంగా ఉంది. ఆమె సహకారంతో నగర పంచాయతీని మరింత అభివృద్ధి చేస్తాము” అని చైర్పర్సన్ సుప్రజ మురళి అన్నారు.

# మొక్కలు నాటుదాం చెట్లను కాపాడుదాం
# 2000 మంది చిన్నారులతో క్రై క్యాంపెయిన్

## భారత హరిత భవిష్యత్తు కోసం మొక్కల నాటే కార్యక్రమం

రేణిగుంట స్వర్ణ సాగరం జూన్ 04

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా క్రై వారు నిర్వహిస్తున్న ఈ క్యాంపెయిన్ గురించి క్రై అనుబంధ సంస్థగా పని చేస్తున్న ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ కెవి రమణ మాట్లాడుతూ పర్యావరణం సుస్థిరంగా ఉండాలంటే అన్ని జీవరాసులు తగిన సంఖ్యలో వైవిధ్యంగా మనుగడ సాగించాలి. ఒకప్పుడు రాబోయే వర్షాలను మన పెద్దలు ముందుగానే ఊహించేవారు. కానీ ఇప్పుడు మారిన వాతావరణ పరిస్థితుల కారణంగా భూతాపం పెరిగిపోవడం, అకాల వర్షాలు, అతివృష్టి, అనావృష్టి, విపరీతమైన ఉష్ణోగ్రతలు, కాలుష్యం మనం చూస్తున్నాము. ఇవన్నీ తిరిగి ముందులా మార్చడానికి మన వంతు కృషి చేయడం కోసం ఆహారపు గొలుసును కాపాడుకోవడం, మొక్కలను పెంచడం, గాలి, నేల, నీరు వీటిని సంరక్షించుకోవడం తప్పనిసరి అని అన్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, మరింత తరచుగా వస్తున్న తుఫానులు, ముంచెత్తుతున్న వరదలు, ముదురుతున్న వాయు కాలుష్యం ఇవన్నీ చిన్నారుల జీవితాలను ఛిద్రం చేస్తున్నాయి. ఇవి కేవలం పర్యావరణ వైపరీత్యాలు మాత్రమే కాదు – పిల్లల ఆరోగ్యం మీద, వారి చదువు మీద, వారి భద్రత మీద, వారి సమగ్ర అభివృద్ధి మీద, మొత్తంగా చిన్నారుల హక్కుల మీద ప్రత్యక్షంగా ప్రతికూల ప్రభావంతో విపత్తులు చూపుతున్నాయి. ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2025 సందర్భంగా, క్రై %–% చైల్డ్ రైట్స్ అండ్ యు %–% ఒక భూమి – ఒక పరిష్కారం మొక్కలు నాటుదాం చెట్లను కాపాడుదాం పేరుతో రెండు రోజుల పర్యావరణ పరిరక్షణ క్యాంపెయిన్‌ను బుధవారం ప్రారంభించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, అండమాన్ – నికోబార్ దీవులలోని దాదాపు 100 గ్రామాలలో 2,000 మంది వరకూ చిన్నారులతో జూన్ 4, 5 తేదీల్లో ఈ క్యాంపెయిన్ చేపట్టింది. సామాజిక పర్యావరణ పరిరక్షణ చర్యలను ముందుండి నడిపించేలా పిల్లలను సన్నద్ధం చేయాలనే లక్ష్యంతో, ఈ రాష్ట్రాల్లోని తన ప్రాజెక్ట్ ప్రాంతాలలో బాలల సంఘాలు (చైల్డ్ కలెక్టివ్స్), కిశోర బాలికల సంఘాలు (అడొలసెంట్ గర్ల్స్ కలెక్టివ్స్) లలోని చిన్నారులు ఈ క్యాంపెయిన్‌లో నిమగ్నమయ్యారు. క్యాంపెయిన్ ముఖ్యాంశాలు తెలిపారు. హరిత పరిరక్షణ అంశంపై క్రై స్థానిక భాషల్లో రూపొందించిన ప్రత్యేక పాఠ్యాంశం ద్వారా చిన్నారుల్లో పర్యావరణం గురించి, దానిని పరిరక్షించాల్సిన ఆవశ్యకత గురించి అవగాహన, అక్షరాస్యత పెంపొందించడం దృష్టి కేంద్రీకరించింది. హరిత పర్యావరణం ప్రాధాన్యత గురించి చిన్నారుల్లో చర్చను, ఆలోచనలను ప్రేరేపించడానికి ఈ శిక్షణ తోడ్పదుతుందనిపాఠశాల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో, గ్రామ పంచాయతీల్లో, ఇళ్లలో నాటడానికి మొక్కలు పంపిణీ చేయాలని కోరుతూ గ్రామ పెద్దలకు ఈ చిన్నారులు అభ్యర్థనలు సమర్పించారు. అలాగే పలు





ప్రాంతాల్లో మొక్కలు నాటారు. చెట్లను సంరక్షించడంతో పాటు, తోటల పెంపకం చేపట్టాలని పెద్దలకు విజ్ఞాపనలు అందించారు.జ్ఞాపకాల చెట్టు కార్యక్రమంలో చిన్నారులు తమకు ఇష్టమైన ఒక చెట్టు గురించి తమ వ్యక్తిగత అనుభవాలు, జ్ఞాపకాలను సృజనాత్మకంగా వ్యక్తీకరించారు. తమ జీవితాల్లో పచ్చదనం ప్రాధాన్యత గురించి, దానితో తమ భావోద్వేగ బంధాల గురించి వివరించారు.శక్తివంతమైన చిత్రలేఖనాలుగా, కదిలించే వీడియో కథలుగా, ఈ చిన్నారులు సామూహికంగా చెట్లతో తమ జ్ఞాపకాలను, అనుబంధాలను వ్యక్తపరిచారు. పర్యావరణ విపత్తులతో తరచుగా ప్రభావితమయ్యే ఈ ప్రాంతాల్లో. ఇప్పుడు ఈ చిన్నారులు రేపటి హరిత భవిష్యత్తుపై ఆశలను చిగురింపజేస్తున్నారు.

### పర్యావరణ విపత్తులు – చిన్నారులపై పెను ప్రభావాలు

ప్రతి చిన్నారికీ సురక్షితమైన, పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణంలో ఎదగడానికి హక్కు ఉందని క్రై పునరుద్ఘాటిస్తోంది. మూడు వైపులా సముద్రంతో కూడిన దక్షిణ భారతదేశం అంతటా వాతావరణ మార్పు ప్రభావాలు తీవ్రమవుతున్న నేపథ్యంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, మరింత తరచుగా వస్తున్న తుఫానులు, ముంచెత్తుతున్న వరదలు, ముదురుతున్న వాయు కాలుష్యం ఇవన్నీ చిన్నారుల జీవితాలను ఛిద్రం చేస్తున్నాయి. ఇవి కేవలం పర్యావరణ వైపరీత్యాలు మాత్రమే కాదు. పిల్లల ఆరోగ్యం మీద, వారి చదువు మీద, వారి భద్రత మీద, వారి సమగ్ర అభివృద్ధి మీద, మొత్తంగా చిన్నారుల హక్కుల మీద ప్రత్యక్షంగా ప్రతికూల ప్రభావం చూపుతున్న పెను విపత్తులు అని క్రై సౌత్ రీజియన్ రీజినల్ డైరెక్టర్ జాన్ రాబర్ట్స్ చెప్పారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో ఏటేటా పెరుగుతున్న ఉష్ణోగ్రతల వల్ల పిల్లలు వడదెబ్బల బారిన పడడం, శ్వాసకోశ అనారోగ్యాలకు గురవడం వంటి సమస్యలు పెరుగుతున్నాయి. అండమాన్, నికోబార్ దీవులతో సహా దక్షిణాన తీరప్రాంతాలు, గిరిజన ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాలు పదేపదే తుఫానులు, వరదలతో దెబ్బతింటున్నాయి, పెద్ద పెద్ద నగరాలు సైతం వరదల్లో మునుగుతున్నాయి. వీటివల్ల తాగునీరు కలుషితమవుతోంది. వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయి. ఇళ్ళు, పాఠశాలు దెబ్బతింటున్నాయి. జనం తరచుగా నిరాశ్రయులు కావడం, సురక్షిత ప్రాంతాలకు తరలిపోవడం వంటి పరిణామాల వల్ల. చిన్నారులు – ముఖ్యంగా సామాజికంగా, ఆర్థికంగా బలహీనమైన కుటుంబాల పిల్లలు తరచుగా బడి మానేయాల్సి వస్తోంది. వారి చదువులు వానాకాలం చదువులు గా అంతరాయాలు ఎదుర్కొంటున్నాయి. ఫలితంగా బాలికలు ఎక్కువ ప్రమాదాల్లో పడుతున్నారు.

భవిష్యత్తుకు భరోసా వాతావరణ న్యాయంలో పిల్లల హక్కులకు తప్పనిసరిగా చోటు కల్పించాలి – అనేది ఈ ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందేశం కావాలి. చెట్లను నాటడం కేవలం ఒక ఆశావహ చర్య మాత్రమే కాదు %–% ఇది భవిష్యత్ తరాల రక్షణ కోసం ఇచ్చే ఒక హామీ అని జాన్ రాబర్ట్స్ అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం చిన్నారుల కార్యాచరణలను గుర్తించి, మద్దతు ఇవ్వాలని పౌరులు, విద్యావేత్తలు, విధాన రూపకర్తలకు క్రై పిలుపునిస్తోంది. వాతావరణ మార్పులకు వ్యతిరేకంగా జరిగే పోరాటం మన సొంత గ్రామాల్లో, మన పరిసరాల్లో ప్రారంభమవుతుందని %–% ఈ మార్పుకు మన చిన్నారులు నాయకత్వం వహిస్తారని క్రై ఫర్ వెడ్ క్యాంపెయిన్ చాటుతోంది.

## శ్రీ పల్లికొండేశ్వర స్వామిని దర్శించిన తమిళ సినీ హాస్యనటుడు యోగి బాబు.



నాగలాపురం -స్వర్ణ సాగరం జూన్ 04:

నాగలాపురం మండలం సురుటుపల్లి గ్రామంలో వెలసియుండు శ్రీ పల్లికొండేశ్వర స్వామి దేవస్థానమును తమిళనాడు చలనచిత్ర ప్రముఖ హాస్య నటుడు యోగి బాబు వారి సహచరులతో కలిసి సందర్శించి స్వామి అమ్మవార్లను దర్శించుకోన్నారు.దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రాలతో యోగి బాబుని ఆశీర్వదించి స్వామి వారి తీర్థ ప్రసాదములను,స్వామి వారి ఫోటోను బహుకరించారు.దర్శనం అనంతరం యోగి బాబు మాట్లాడుతూ చాలా రోజుల తర్వాత ఆలయంనీ సందర్శించడం చాలా ఆనందంగా ఉంది అంటూ ముఖ్యంగా ఈ ఆలయంలో శ్రీ గౌరీ సమేత దక్షిణామూర్తి స్వామివారిని దర్శించుకోవడం వలన తాను సంతోషంగా ఉన్నానని పేర్కొన్నారు. ప్రముఖ హాస్య నటుడు యోగి బాబుతో సెల్ఫీలు,ఫోటోలు తీసుకొనుటకు భక్తులు అధిక సంఖ్యలో ఉత్సాహం చూపించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

## తిన్న తర్వాత కూడా ఆకలిగా ఉందా.. ఎందుకో తెలుసుకోండి..

మన ఆహారపు అలవాట్లపై మనం శ్రద్ధ వహించాలి. కొంచెం అజాగ్రత్తగా ఉన్నా కూడా శరీరంపై చెడు ప్రభావం ఉంటుంది. అయితే, కొంతమందికి తిన్న తర్వాత కూడా వెంటనే ఆకలిగా అనిపిస్తుంది. దీనికి కారణం ఏంటో తెలుసుకుందాం..

మన ఆరోగ్యం మనం తినే ఆహారంపై ఆధారపడి ఉంటుంది. కొంతమంది ఎప్పుడు ఆకలి వేస్తే అప్పుడు తింటారు. ఇంకొంత మంది టైం ప్రకారం తింటారు. ఇలా రోజుకు రెండు లేదా మూడు సార్లు తినే వారు ఉన్నారు. అయితే, కొన్నిసార్లు ఎంత తిన్నా కూడా కడుపు నిండదు. ఎంత తిన్నా ఇంకా తినాలని అనిపిస్తుంది. మీకు కూడా ఇలానే అనిపిస్తే, శరీరంలో ఏదో ఒక సమస్య ఉందని అర్థం. భోజనం తిన్న తర్వాత కూడా ఇంకా ఆకలిగా అనిపిస్తే దాని వెనుక 5 కారణాలు ఉండవచ్చని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం

### ప్రోటీన్, ఫైబర్ లేకపోవడం

శరీరంలో ప్రోటీన్, ఫైబర్ వంటి పోషకాలు లేకపోవడం వల్ల ఎంత తిన్నా కూడా మీకు ఇంకా తినాలని అనిపిస్తుంది. ఈ రెండు కడుపు చాలా సేపు నిండినట్లు అనిపించేలా చేస్తాయి. అనవసరమైన ఆకలి కోరికల నుండి మీకు విముక్తిని కలిగిస్తాయి. ఇవి లేకపోవడం వల్ల మీకు పదే పదే



ఆకలి వేస్తుంది. అందువల్ల, మీ భోజనంలో కచ్చితంగా ప్రోటీన్, ఫైబర్ వంటి పోషక ఆహారాలు ఉండేలా చూసుకోండి. ఈ రెండు పోషకాలు ఆకలిని నివారించడంలో సహాయపడుతాయి.

### నీటి కొరత

కడుపు నిండా భోజనం చేసిన తర్వాత కూడా మీకు ఆకలిగా అనిపిస్తే, మీ శరీరంలో నీటి కొరత ఉందని అర్థం. కాబట్టి, రోజుకు 8 గ్లాసుల నీరు తాగండి. తినేటప్పుడు కొంచెం నీరు కూడా తాగండి.

### రక్తంలో చక్కెర స్థాయి ఎక్కువగా ఉండటం

భోజనం చేసిన తర్వాత కూడా ఆకలిగా అనిపిస్తే, అది రక్తంలో చక్కెర స్థాయి ఎక్కువగా ఉండటం వల్ల కావచ్చు. మీరు డయాబెటిక్ లేదా ప్రీ-డయాబెటిక్ అయితే మీ రక్తంలో చక్కెరను క్రమం తప్పకుండా చెక్ చేసుకోని తగిన జాగ్రత్తలు తీసుకోండి.

### త్వరగా తినే అలవాటు

మీకు త్వరగా ఆహారం తినే అలవాటు ఉంటే ఆ అలవాటు మంచిది కాదు. ఆహారాన్ని మీ నోటిలో బాగా నమిలి, ఆపై మింగండి. ఇలా చేస్తే తిన్న వెంటనే మీకు ఆకలిగా అనిపించకుండా ఉంటుంది.

### కేలరీలు తీసుకోకపోతే

ఆహారంలో సరైన మొత్తంలో కేలరీలు తీసుకోకపోతే, తిన్న తర్వాత కూడా మీకు ఆకలిగా అనిపిస్తుంది. మీ శరీరం కూడా బలహీనంగా మారవచ్చు. మీరు వ్యాయమం ఎక్కువగా చేస్తుంటే దానికి తగ్గట్టు కేలరీలు కూడా తీసుకోవాలి.

ఈ అలవాట్లను అలవాటు చేసుకోండి

ప్రోటీన్, ఫైబర్ అధికంగా ఉండే ఆరోగ్యకరమైన అల్పాహారం తీసుకోండి.

రోజంతా పుష్కలంగా నీరు తాగండి.

మధ్యాహ్న భోజనంలో పోషకమైన ఆహారం తీసుకోండి.

నెమ్మదిగా తినండి, ఆహారాన్ని బాగా నమలండి.

అనవసరమైన ఒత్తిడిని నివారించండి.

రక్తంలో చక్కెర స్థాయిని నిర్వహించండి.

ప్రతిరోజూ 8 గంటలు ప్రశాంతంగా నిద్రపోండి.

మీకు ఆకలిగా అనిపించినప్పుడు ఆరోగ్యకరమైన స్నాక్స్ తినండి

## అనంతవరంలో వన మహెూత్సం.. హాజరు కానున్న సీఎం, డిప్యూటీ సీఎం

ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అనంతవరంలో పర్యటించనున్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లను మున్సిపల్ శాఖ మంత్రి పి నారాయణ పర్యవేక్షించారు.

అమరావతి, జూన్ 04:

ప్రపంచ పర్యావరణ దినోత్సవం నేపథ్యంలో గురువారం రాజధాని అమరావతిలోని అనంతవరంలో వన మహెూత్సవం కార్యక్రమం నిర్వహించనున్నట్లు మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి.నారాయణ వెల్లడించారు. ఈ వన మహెూత్సవ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తోపాటు పలువురు మంత్రులు, ప్రజా ప్రతినిధులు హాజరవుతారని చెప్పారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే శ్రవణ్ కుమార్‌తో కలిసి అనంతవరంలో మంత్రి నారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా అందుకు సంబంధించిన కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించారు.అనంతరం మంత్రి పి నారాయణ విలేకర్లతో మాట్లాడుతూ.. ప్రపంచంలో అత్యుత్తమ నగరంగా అమరావతి ఉండాలనేది సీఎం చంద్రబాబు లక్ష్యమని స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడైనా నిర్మాణాలకు 10 శాతం బ్లూ అండ్ గ్రీన్ ఉంటుంది.. కానీ అమరావతిలో 30 శాతం బ్లూ అండ్ గ్రీన్ ఉండేలా నిర్మిస్తున్నామన్నారు. భవిష్యత్తులో కనీసం 2 నుంచి 3 డిగ్రీల ఉష్ణోగ్రతలు తక్కువ ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు.

## ఇసుక తవ్వకాలు అడ్డుకున్న గ్రామస్తులు

పెళ్లకూరు స్వర్ణసాగరం జూన్ 4.

మండలంలోని దిగువ కలవకూరు గ్రామం వద్ద స్వర్ణముఖిలో యంత్రాలతో ఇసుక తవ్వకాలను బుధవారం గ్రామస్తులు అడ్డుకొని నిలిపివేశారు. ప్రభుత్వం డీసెల్టింగ్ పేరుతో ఇచ్చిన అనుమతులతో సంబంధిత కాంట్రాక్టర్ స్వర్ణముఖి నదిలో యంత్రాలు పెట్టి ఇసుక త్రవ్వకాలు చేపట్టాడు. యంత్రాలతో ఇసుక త్రవ్వకాలు చేపట్టడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి వ్యవసాయ మోటార్లకు సాగునీరు అందే పరిస్థితి ఉండదని, అన్నదాతల భవిష్యత్తు అంధకారం అవుతుందని కలవకూరు, పుల్లూరు, చింతపూడి తదితర గ్రామాలకు చెందిన పలువురు రైతులు ఇసుకతవకాలను అడ్డుకొని నిలిపివేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.







## బన్నీ వాస్‌తో చేతులు కలిపిన ప్రియదర్శి.. 'మిత్రమండలి' అంటూ కొత్త ప్రయాణం

'బలగం', 'కోర్టు', 'సారంగపాణి జాతకం' వంటి చిత్రాలతో నటుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్న ప్రియదర్శి ఇప్పుడు మరో కొత్త ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. గీతా ఆర్ట్స్ 2 బాధ్యతల నుంచి విరామం తీసుకున్న నిర్మాత బన్నీ వాస్, తన సొంత బ్యానర్ బన్నీ వాస్ వర్క్స్‌ని ప్రారంభించి, దానిలో మొదటి సినిమాగా ఒక కొత్త ఎంటర్‌టైనర్‌ను నిర్మించబోతున్నారు. ఈ చిత్రానికి మిత్రమండలి అనే టైటిల్ ఖరారు చేసినట్లు సమాచారం. ఈ చిత్రంలో కథానాయకుడిగా నటిస్తున్నాడు ప్రియదర్శి. ఈ మూవీకి సంబంధించి అప్‌డేట్‌ను త్వరలోనే వెల్లడించనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇక ఈ సినిమాను బన్నీ వాస్‌తో పాటు, 'హాయ్ నాన్న' ఫేమ్ ఐరా ఎంటర్‌టైన్‌మెంట్స్ సప్త అశ్వ క్రియేషన్స్ నిర్మాణ సంస్థలు సంయుక్తంగా నిర్మించబోతున్నాయి. కామెడీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ సినిమాతో ఎస్ విజయేంద్రను దర్శకుడిగా పరిచయం కాబోతున్నాడు. ఆర్ఆర్ ధృవన్ సంగీతం అందించబోతున్నాడు.



## అప్పుడు నాతో అసభ్యంగా.. ఇప్పుడు స్టార్ డైరెక్టర్‌గా చెలామణీ

తెలుగు సినిమా ఇండస్ట్రీ.. పైకి కనిపించేంత అందంగా అయితే ఉండదు. ఎప్పటికప్పుడు పలువురు యంగ్ హీరోయిన్లు, యువతులు.. తమకు ఎదురైన చేదు అనుభవాల్ని బయటపెడుతుంటారు. శారీరకంగా ఎంతలా ఇబ్బంది పడ్డామనే విషయాన్ని చెబుతుంటారు. ఇప్పుడు కూడా మోడల్ కమ్ నటి అయిన మౌనీషా చౌదరి.. ఓ తెలుగు దర్శకుడి వల్ల తాను ఇబ్బంది పడిన విషయాన్ని బయటపెట్టింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ దీని గురించి పంచుకుంది. 'టాలీవుడ్‌కి చెందిన ఓ దర్శకుడు.. నాకు ఫోన్ చేసి ఆయన తీస్తున్న సినిమాలో నటించమని కోరాడు. అవకాశం ఇస్తానని కూడా చెప్పాడు. నాకు ఆ మూవీలో నటించడం ఇష్టం లేదు. ఇదే ఆయనకు చెప్పినా సరే వినకుండా నా తొడల సైజ్(కొలతల) గురించి అడిగి ఇబ్బంది పెట్టాడు. అసలు సినిమా అవకాశానికి, దానికి సంబంధం ఏంటి? ప్రస్తుతం ఆ దర్శకుడు స్టార్ అయిపోయాడు. పెద్ద పెద్ద యాక్టర్స్‌తో మూవీస్ చేస్తున్నాడు' అని మౌనీషా చౌదరి చెప్పుకొచ్చింది. మోడల్‌గా గుర్తింపు తెచ్చుకున్న మౌనీషా చౌదరి.. ప్రస్తుతం అమెరికాలోని ఉతాలో ఉంటుంది. 2016లో 'మిస్ ఆసియా ఉతా'గా కిరీటం గెలుచుకుంది. స్నో అక్కగా గుర్తింపు తెచ్చుకున్న ఈమెకు ఇన్ స్టాలో మంచి ఫాలోయింగ్ ఉంది. రీసెంట్‌గానే అమెరికా వెళ్లిన మంచు విష్ణుతో కలిసి 'కన్నప్ప' టూర్‌లో పాల్గొంది. సినిమాను ప్రమోట్ కూడా చేసింది. అలాంటి ఈమె.. తనకెదురైన క్యాస్టింగ్ కౌచ్ అనుభవాన్ని బయటపెట్టింది. కానీ సదరు దర్శకుడు పేరేంటి అనేది మాత్రం చెప్పలేదు.




## లక్ష్మీ నరసింహ రీ రిలీజ్.. ట్రైలర్ ఆగయా!

టాలీవుడ్ కొద్దికాలంగా రీ రిలీజ్‌ల ట్రెండ్ నడుస్తోంది. ఇటీవల మహేశ్ బాబు నటించిన ఖలేజా విడుదల కాగా.. బాక్సాఫీస్ వద్ద కళ్ల చెదిరే కలెక్షన్స్ రాబట్టింది. ఈ నేపథ్యంలో నందమూరి బాలకృష్ణ, ఆసిన్ జంటగా నటించిన సూపర్ హిట్ మూవీ లక్ష్మీ నరసింహ సైతం బిగ్ స్క్రీన్‌పై సందడి చేయనుంది. ఈనెల 10న బాలయ్య బర్త్ డే కావడంతో రెండు ముందుగానే ఈ సినిమాను థియేటర్లలో విడుదల చేస్తున్నారు. ఈ బ్లాక్‌బస్టర్ మూవీని జూన్ 8న థియేటర్లలో రీ రిలీజ్ చేస్తున్నారు ఈ నేపథ్యంలోనే తాజాగా ఈ మూవీ రీ రిలీజ్ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. కాగా.. 200లో వచ్చిన ఈచిత్రానికి జయంత్ సి. పరాన్జీ దర్శకత్వం వహించారు. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచింది. ఈ మూవీ శ్రీ సాయి గణేష్ ప్రొడక్షన్స్ పతాకంపై బెల్లంకొండ సురేశ్ నిర్మించారు. ఈ సూపర్ హిట్ చిత్రానికి మణిశర్మ సంగీతం అందించారు.



## ఆ హీరోయిన్ అంటే నాకు పిచ్చి.. ఆమెతో నటించాలని ఉంది

సినీప్రియులు అత్యధికంగా ఇష్టపడే సౌత్ హీరోలలో దుల్కర్ సల్మాన్ ఒకరు. ఎన్నో హిట్ చిత్రాల్లో నటిస్తూ తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ స్టార్ హీరో.. ఇప్పుడు లక్కీ భాస్కర్ సినిమాతో మరో విజయాన్ని అందుకున్నాడు. డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకత్వం వహించిన ఈ సినిమాకు అడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తుంది. ఇప్పటికే రూ.100 కోట్లకు పైగా వసూళ్లతో బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. ఇదెలా ఉంటే.. గతంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న దుల్కర్ సల్మాన్ తన కెరీర్ గురించి కాకుండానే పర్సనల్ లైఫ్ గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. అలాగే తనకు ఓ హీరోయిన్ తో నటించాలని ఉందని వెల్లడించారు. ఆమె మరెవరో కాదు.. బాలీవుడ్ అందాల తార కాజోల్. ఎన్నో హిట్ చిత్రాల్లో కాజోల్ తన పాత్రలకు ప్రాణం పోసిన తీరు ఎంతో అందంగా ఉంటుందని తెలిపాడు దుల్కర్. కాజోల్ పోషించే పాత్రలకు అన్ని భావోద్వేగాలను ప్రేక్షకులు నిజంగా అర్థం చేసుకోగలరని అన్నారు. 'నాకు కాజోల్‌తో నటించాలని ఉంది. ప్రతి సినిమాలో ఆమె పాత్రలను చూపించిన తీరు అద్భుతం. తన పాత్రలకు ఎంత అందంగా జీవం పోస్తుంది. ప్రేక్షకులు తమ ప్రతి కథలోని భావోద్వేగాలను సరిగ్గా అర్థం చేసుకోగలరు. ఆమె నవ్వితే గుండెల్లో నుంచి నవ్వినట్లుగా అనిపిస్తుంది. ఇక ఆమె ఏడ్చే పాత్రలు అదే ఎమోషనల్ రోల్స్ చేస్తే నిజంగానే జరిగిందా అన్నట్లుగా కనిపిస్తుంది. ఆమె పాత్రలను అంత చిత్తశుద్ధితో పోషిస్తుంది ' అన్నారు దుల్కర్ సల్మాన్.




## బిగ్‌బాస్ ఫేమ్ గౌతమ్ కృష్ణ కొత్త మూవీ

బిగ్ బాస్ 7 కంటెస్టెంట్ గౌతమ్ కృష్ణ హీరోగా నటిస్తోన్న తాజా చిత్రం 'సోలో బాయ్'. ఈ చిత్రంలో శ్వేతా అవస్తి, రమ్య పసుపులేటి హీరోయిన్లుగా నటించారు. నవీన్ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సెవెన్ హిల్స్ ప్రొడక్షన్స్ పై సతీష్ కుమార్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేశారు మేకర్స్. వచ్చేనెల 4వ తేదీన థియేటర్లలో సందడి చేయనుందని ప్రకటించారు. బిగ్‌బాస్‌తో ఫేమ్ తెచ్చుకున్న గౌతమ్ కృష్ణ హీరోగా అభిమానులను అలరించనున్నారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్ పోస్టర్ ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంది. ఈ కథ చాలా కొత్తగా అనిపించి, ఈ సినిమాను నిర్మించినట్లు డైరెక్టర్ నవీన్ అన్నారు. ఈ చిత్రం కచ్చితంగా అందరికి నచ్చుతుందని తెలిపారు. కాగా.. గౌతమ్ కృష్ణ గతంలో ఆకాశవీధుల్లో అనే చిత్రంలో నటించారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజైన పడిపోయానే సఖి అనే లిరికల్ సాంగ్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ రొమాంటిక్ లవ్ సాంగ్ ఆడియన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంది. ఈ చిత్రంలో పోసాని కృష్ణ మురళి, అనిత చౌదరి, డాక్టర్ భద్రం, అరుణ్ కుమార్, ఆర్కే మామ, షఫీ కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాకు జుడా సంధి సంగీతమందించారు.